

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

మహబూబ్‌నగర్

8 పేజీలు | మంగళవారం | నవంబర్ 28,2023 | www.navatelangana.com

తగ్గేదేలే

- ఒకరిపై ఒకరు విమర్శ నాస్త్రాలు
- బీఆర్ఎస్ కాంగ్రెస్ , బీజేపీల బహిరంగ సభలు
- నేడు సాయంకాలంతో ప్రచారం బంద్
- ఇక రహస్య ప్రచారాలు గడపగడపకు గిఫ్టులు





జాతీయ ప్రాంతీయ పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు సైతం ఎన్నికల ప్రచారంలో తగ్గేదేలే అంటున్నారు. జాతీయ నాయకుల రాకతో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రచారాలు వేడెక్కాయి. నేటితో ప్రచారం ముగియనుండగా రాజకీయ పార్టీలు అస్త్ర శాస్త్రాలకు పదును పెడుతున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ,బీఎస్పీ, స్వతంత్ర అభ్యర్థుల సైతం విస్తృత ప్రచారాలు నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ నుంచి రాహుల్ గాంధీ రేవంత్ ప్రియాంకలు సభలో పాల్గొంటుండగా టీఆర్ఎస్ నుంచి కేటీఆర్, కేసీఆర్‌లు విస్తృతంగా సభలలో మాట్లాడుతున్నారు. ప్రచారం ముగిసిన వెంటనే రహస్యమంతనాలు గిఫ్ట్ ల పంపకాలకు నాయకులను కార్యకర్తలను సిద్ధం చేస్తున్నారు. నేటి సాయంత్రంతో ప్రచారం ముగియనుండగా రాజకీయ పార్టీలు తమ నాయకులను రంగంలోకి దించుతున్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి ఏఐసీసీ ముఖ్య కార్యదర్శి ప్రియాంక రాహుల్ గాంధీ, పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖార్గే తో నేడు కోస్గి గద్వాలలో జరిగే భారీ బహిరంగ సభలో ప్రసంగించారు. బీజేపీ సైతం అమిత్ షా ఈటెల నడ్డాలతో ప్రచారం చేసి అనేక వాగ్దానాలను ఇస్తున్నారు. బీఆర్ఎస్ నుంచి ఇప్పటికే కేసీఆర్ ,కేటీఆర్ తో పాటు మంత్రులు విస్తృత పర్యటనలు చేశారు. పర్యటనలో ఒకరిపై ఒకరు విమర్శనాస్త్రాలను సంధిస్తున్నారు.

నవ తెలంగాణ -
మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

మిగతా 4 పేజీలో

కేసీఆర్‌కు డబుల్ బెడ్ రూమ్ కట్టిస్తా

- మోడీ, కెసిఆర్ మెడలు వంచే బాధ్యత నాది, కొడంగల్ ... తెలంగాణను దత్తత తీసుకుంటుంది.
- కోస్గి బహిరంగ సభలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ, టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి.



నవతెలంగాణ-కోస్గి/ ధరూర్

నియోజకవర్గంలో ఎవరికైనా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వచ్చాయా... రాలే... లక్ష కోట్లు మింగిండు, పదివేల ఎకరాలు ఆక్రమించు కున్నాడు... చర్లపల్లి జైల్లో కెసిఆర్ కు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టిస్తా....నీ కొడుకు.. నీకోడలు..నీబిడ్డ.. నీ అల్లు డు కూడా జైలుకు వస్తారని కేసీఆర్‌పై మండిపడ్డారు. సోమవారం గద్వాలలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ విజయభేరీ సభ, కోస్గి మున్సిపాలిటీ కేంద్రంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కొడంగల్ నాకు అస్తిత్వాన్ని, ఆత్మ గౌరవాన్ని, నిజా యితీగా నిలబడే పోరా టాన్ని ఇచ్చింది. తల తెగి కింద పడ్డ ఎవరు ముందు లొంగకూడదని నాకు నేర్పింది.మీరు అండగా ఉన్నంతవరకు ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి కెసిఆర్‌లతో నిటారుగా నిలబడి ,కొట్లాడి వారి మెడలు





వంచే బాధ్యత నాది అన్నారు. మిత్రు లారా ఈ మొక్కను మీరు నాటారు. కాంగ్రెస్ అభ్యర్థి సరితమ్మ కి మద్దతుగా పర్యటించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అవినీతి ఆకాశన్నంటిందన్నారు. రెండు సార్లు అధికారం ఇస్తే బీఆర్ఎస్ ఏం చేసిందని ప్రియాంక గాంధీ ప్రశ్నించారు. గద్వాల నియోయోజకవర్గంలో సరితమ్మ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మా కొడంగల్ నియో జకవర్గంలో రేవంత్ రెడ్డిని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఇన్చార్జ్ మాణిక్ రావు టాక్రె,పరిగి ఎమ్మెల్యే అభ్యర్థి రామ్మోహన్ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే అభ్యర్థి మనోహర్ రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ తిరుపతిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లో చేరిక : ఎస్ఆర్ రెడ్డి



నవ తెలంగాణ-నారాయణపేట టౌన్

నారాయణపేట జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం పేట ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్. రాజేందర్ రెడ్డి సమక్షంలో నారాయణపేట ఆటో యూనియన్ నాయకులు సోమవారం ఎస్. రాజేందర్ రెడ్డి సమక్షంలో దాదాపు 50 మంది బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండవా కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే ఆహ్వానించారు. అందరూ కలిసికట్టుగా పనిచేసే కారు గుర్తుకు ఓటు వేయించి గెలిపించాలని ఎస్. రాజేందర్ రెడ్డి ఆటో యూనియన్ నాయకులను కోరారు. ఆటో యూనియన్ వారు మద్దతు తెలుపుతామని అన్నారు. మరియు నారాయణపేట జిల్లా ధన్వాడ మండల కేంద్రంలోని బిజెపి, బీజేవైఎం మరియు కాంగ్రెస్ పార్టీకి చెందిన దాదాపు 30 మంది బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎస్ఆర్ రెడ్డి మాట్లాడుతు నియోజకవర్గంలో, జిల్లా కేంద్రంలో అభివృద్ధి పనులకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు. కారు గుర్తుకు ఓటేసి ఈసారి గెలిపించినచో ఇంకా అభివృద్ధి పనులు చేస్తానని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు 60 సంవత్సరాలలో నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. కెసిఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత నారాయణపేట నియోజకవర్గం ల ఎన్నో అభివృద్ధి పనులు చేశానని ఎస్ఆర్ రెడ్డి అన్నారు. ఈసారి బ్యాలెట్ నమూనా నంబర్ 4 పై కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. బిఆర్ఎస్ ని గెలిపించండి అభివృద్ధిని చూడండన్నారు. కాబట్టి కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి రాష్ట్రాన్ని నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందు ఉంచుదామని అన్నారు.

మీ ఆశీస్సులే నాబలం : మంత్రి నిరంజన్ రెడ్డి



వనపర్తి : మీ ఆశీస్సులే నా బలమని బీఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఖిల్లా ఘనపురం మండలం లోని సూరాయపల్లి గ్రామం లో, వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోనినర్సింగాయి పల్లి, నాగవరం కాలనిలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ పనుల కాలంలో కూడా ఇంత మంది రావడం చాలా అనందంగా ఉన్నదన్నారు. “2018 లో మొదటి సారి ఎమ్మెల్యే అయ్యి మంత్రిని అయ్యాను ..,ఒక్కసారి ఎమ్మెల్యే అయితేనే 12 సార్లు ఎమ్మెల్యేలుగా పనిచేసిన వారికంటే ఎక్కువగా చేశాను” అని ఆయన చెప్పారు. నర్సింగాయి పల్లి వనపర్తి కి బంగారు తునక.... పాత పట్టణం అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో మాత శిశు సంరక్షణ కేంద్రం, పీజీ కళాశాల ఇక్కడ ఏర్పాటు చేశా .. త్వరలో ఆర్టీవో కార్యాలయం సైతం ఇక్కడ ఏర్పాటు కానున్నదని మంత్రి చెప్పారు. వనపర్తి జిల్లా కేంద్రం కావడంతో ప్రైవేటు సంస్థలు అనేకం ఇక్కడకు వచ్చాయని, దీనివల్ల చాలా మందికి అనేక పనులు దొరుకుతున్నాయన్నారు. కారు గెలిస్తే నియోజకవర్గం ప్రజలందరూ గెలుస్తారన్నారు. 2 వేల పింఛన్ 5 వేలు అవుతుందన్నారు. పింఛన్ లేని అర్హులైన మహిళలు సౌభాగ్య లక్ష్మి, గృహలక్ష్మి పథకం కింద అందరికి అమలు చేయడం జరుగుతుందన్నారు. గ్యాస్ సిలిండర్ పెరుగుతూనే ఉన్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ భరించి రూ 400 లకే ఇవ్వనున్నట్లు తెలిపారు. భూమి ఉన్న వాళ్లకు రైతుభీమా ఇస్తున్నారని, భూమి లేని వారి పరిస్థితి ఏంటిదని ప్రజల నుండి వినతులు రాగా ప్రభుత్వం ఆలోచించి భూమి లేని నిరుపేదలకు రైతు బంధు తరహాలో కెసిఆర్ భీమా ను అమలు చేయనున్నామన్నారు.



తెలంగాణ రాక ముందు ఉన్న పరిస్థితి ని చూస్తే ప్రస్తుతం సాగునీళ్లు, మంచి నీటి వసతి వంటి అన్ని సౌకర్యాలు కల్పించడంతో అప్పటికి ఇప్పటికి చాలా మెరుగు అయిందన్నారు . ఇంకా మెరుగు కావాలన్నదే ప్రభుత్వం లక్ష్యమని, భవిష్యత్తు లో జరిగి మీ కండ్ల ముందు కనిపిస్తుందన్నారు. ప్రభుత్వం వల్ల ఏమి సాధ్యం అవుతుందో అదే చెబుతామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ కమిటీ కి ఫిర్యాదు చేసి రైతు బంధు ఆపారన్నారు. రైతు బంధు వస్తే రైతులు బాగుపడుతారని అక్కసు తో రైతు బంధును రాకుండా చేశారన్నారు.

మంత్రి సమక్షంలో పార్టీ చేరికలు

ఖిల్లా ఘనపురం మండల కేంద్రానికి చెందిన రాంరెడ్డి తో పాటు 10 మంది వివిధ పార్టీల నుండి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. దీక్ష లో ఉండి కూడా పార్టీలో చేరడం అయ్యప్ప స్వామి ఆశీర్వాదాం వచ్చిందని భావిస్తున్నాన్ని మంత్రి నిరంజన్ రెడ్డి తెలిపారు.

కాంగ్రెస్ పార్టీకి ముదిరాజుల మద్దతు

– రాష్ట్ర ఉపాధ్యక్షుడు గండిట్ నరసింహులు



హన్వాడ : మండలంలోని ముదిరాజుల మద్దతు కాంగ్రెస్ పార్టీకి ప్రకటిస్తున్నామని జర్నలిస్టు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గండిట్ నరసింహులు పేర్కొన్నారు. సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ముదిరాజులకు అన్యాయం చేసిందన్నారు . రాష్ట్రంలో కనీసం ఒక్క సీటు కేటాయించలేదన్నారు. ఓట్ల కోసమే పనికొస్తామా రాజకీయంగా మేము పనికిరామా అని ప్రశ్నించారు. ఓటు బ్యాంకుగా చూసే బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బీసీ డీ నుండి బీసీఏలోకి మారుస్తారని పేర్కొన్నారు. ముదిరాజ్ సోదరులు హస్తం గుర్తుకు ఓటు వేసి యెన్నం శ్రీనివాస్ రెడ్డిని గెలిపించాలని కోరారు. అందుకు హన్వాడ ముదిరాజ్ సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు శివ తదితరులు పాల్గొన్నారు.

విద్యా, ఉపాధి, అభివృద్ధే లక్ష్యం

- కాంగ్రెస్ అభ్యర్థి శ్రీనివాస్ రెడ్డి



మహబూబ్‌నగర్ : గత పది సంవత్సరాలుగా నియోజకవర్గంలో భూ కబ్జాలు భయభ్రాంతులకు అక్రమ కేసుల నుంచి ప్రజలకు విముక్తి కల్పిస్తూ విద్యా ఉపాధి అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని కాంగ్రెస్ అభ్యర్థి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఈ నియోజకవర్గంలో అభివృద్ధి ముసుగులో అరాచక పాలన సాగిందని ఆరోపించారు. 2023 ఎన్నికలలో ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురుతుందని రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలో రూ.100 కోట్లతో ఎస్వీఎస్ డిగ్రీ కళాశాలలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేసి అందరికీ శిక్షణ ఇస్తామని తెలిపారు. జిల్లా కేంద్రంలో ట్రిబుల్ ఐటీ ఏర్పాటు మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామన్నారు. అండర్ డ్రైనేజీ వ్యవస్థను తీసుకొస్తారని హామీ ఇచ్చారు.తైబజారు రద్దు చేస్తానన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల స్థలం సేకరించి వెంటనే అందిస్తామన్నారు.క్రీడా రంగాన్ని ప్రోత్సహించే విధంగా రాష్ట్రస్థాయి క్రీడా పాఠశాల ఏర్పాటు జర్నలిస్టులకు సొంత వంటి ముఖ్యమైన అంశాలను పరిష్కరిస్తామన్నారు. ఓటర్లంతా తమ ఓటు హక్కును ధర్మం వైపు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎన్ పీ వెంకటేష్, టీఎన్జీవో మాజీ అధ్యక్షులు రాజేందర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్ సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీలో చేరిక



రాజాపూర్ : మండలంలోని కుత్నేపల్లి బోడగుట్ట గ్రామ పంచాయతీలో కాంగ్రెస్ పారీ నాయకులు తిరిగి సొంత గూటికి జడ్చర్ల యువ నేత అభిమన్యు రెడ్డి ఆధ్వర్యంలో చేరారు. చేరిన వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.కార్యక్రమంలో కుత్నేపల్లి బోడగుట్టసర్పంచ్ సేవ్యానాయక్, గ్రామ యువనాయకులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

రాజాపూర్ : మండల కేంద్రంలోని వడ్ల జగదీశ్వర చారి కుమార్తె వడ్ల యశ్విత వివాహానికి బీఆర్ఎస్ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి ,గ్రామ పెద్దలు, అభిమన్యు యువసేన నాయకుల ద్వారా రూ.10,000/-ల ఆర్థికసాయం చేశారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపీపీ మహిపాల్ రెడ్డి, సర్పంచుల సంఘం మండలధ్యక్షులు కప్పేరి బచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ హన్మగల్ల నర్సింహులు, సీనియర్ నాయకులు ఆనంద్ గౌడ్, బీఆర్ఎస్ వైస్ ప్రెసిడెంట్ రాచమల్ల యాదగిరి, వార్డ్ సభ్యులు అచ్చయ్య, సత్యయ్య, దేవేందర్, విజయ్, లింగం, శ్రీనివాస్, హన్మంతు , బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే అభ్యర్థి సుడిగాలి పర్యటన

- రోజు నాలుగు మండలాల ప్రచారం
- అభివృద్ధి చేశాం.. ఓట్లు అడుగుతున్నాం
- ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి లక్ష్మారెడ్డి

బాలానగర్ : జడ్చర్ల బీఆర్ఎస్ అభ్యర్థి లక్ష్మారెడ్డి సోమవారం సుడిగాలి పర్యటన చేశారు . నవ పేట. బాలానగర్. మిడ్జిల్ .మండలాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు .బాలానగర్ మండలంలోని వీరన్నపల్లి. ఉడిత్యాల .పెద్దాయపల్లి .బాలానగర్. తిరుమలగిరి గ్రామాలలో ప్రచారం చేశా రూ ఆదరించండి అందుకే ఓట్లు అడుగుతున్నాం. ఈ నెల 30న జరగబోయే అసెంబ్లీ ఎన్నికలలో కారు గుర్తుకే ఓటేసి అత్యధిక మెజార్టీలో గెలిపించాలని ఎన్నికల ప్రచారంలో భాగంగా చేపట్టిన రోడ్ షోలో ఆయన అన్నారు .గత తొమ్మిది సంవత్సరాలలో రాష్ట్రంలో ముఖ్యమంత్రి కె చంద్రశేఖర రావు ఆధ్వర్యంలో అన్ని గ్రామాలు ఎంతో అభివృద్ధి జరిగిందని అన్నారు. మిషన్ కాకతీయతో చెరువులన్నీ జలకలతో నిండి ఉన్నాయని ఆయన అన్నారు. మిషన్ భగీరథ తో ఇంటింటికి ఆయన మహిళలకు గుర్తు చేశారు. రైతులకు గృహనీలకు 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. పింఛన్ ఇచ్చి ఆదుకుంటున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు. బాలానగర్ నుండి ఊ డిత్యాల వరకు వీటి రోడ్డు ఏర్పాటు చేశామని ప్రయాణికులు సుఖసంతోషంలో ఉన్నారని ఆయన గుర్తు చేశారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేశామని ఎన్నికల ప్రచారంలో అన్నారు. సూరారం కాజ్వే చేయవంతెన గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్నందున బ్రిడ్జి పన్నులు పనులు పూర్తి చేశామని ఆయన గుర్తు చేశారు.



బాలానగర్‌లో..

ఇప్పటికే అన్ని చేశాము మిగిలిపోయిన పనులన్నీ తర్వాత పూర్తి చేస్తామని ఆయన ఓటర్లతో అన్నారు. ఆయన వెంట జీసిసి చైర్మన్ వాళ్లే నాయక్ .డిసిసి చైర్మన్ ప్రభాకర్ రెడ్డి. గిరిజన నాయకుడు లక్ష్మణ్ నాయక్ . మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాసరావు. గోపాల్ రెడ్డి. సర్పంచ్ మల్లేష్ యాదవ్ .ఎంపీటీసీ ప్రదీప్ కుమార్. గ్రామ యువజన సంఘం అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్. కొమురయ్య. ఆవుల నర్సింహులు. నరేష్. శరణ్య య మాజీ ఎంపీటీసీ సాయి కృష్ణ. తోపాటు వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు అధిక సంఖ్యలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.

రైతు వ్యతిరేక కాంగ్రెస్ పార్టీకి ఓటుతో బుద్ధి చెప్పాలి : బీఆర్ఎస్ నాయకులు

మిడ్జిల్ : రైతు వ్యతిరేక కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని, రైతులు, పేద ప్రజల కోసం నిరంతరం అండగా ఉండే జడ్చర్ల ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీ ఆర్ ఎస్ జిల్లా నాయకులు, బాల్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, జైపాల్ రెడ్డి, శ్రీనివాస్ గుప్తా, సర్పంచులు, మంగమ్మ శ్రీనివాసులు సునీత నరసిం హారెడ్డి, నారాయణరెడ్డి,



మిడ్జిల్‌లో..

రాధిక ప్రతాపరెడ్డి, రఫీ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో బీఆర్.ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారాన్ని నిర్వహి ంచారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీల మాటలు నమ్మి ప్రజలు మోసపోతే ఐదు సంవత్సరాలు గోసపడతారని అభివృద్ధి చేస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి ప్రజలందరూ అండగా ఉండాలని కోరారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని అభివృద్ధి కేసీఆర్ రాజకీయాల కతీతంగా అన్ని గ్రామాలు అభివృద్ధి చేసి చూపించారని జడ్చర్ల నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్న జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి ప్రజలు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ కాంతమ్మ బాలస్వామి, ఆయా గ్రామాల ఎంపీటీసీలు నాయకులు యూత్ వింగ్ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు, రైతు సమన్ సమితి మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, బంగారు, నవీనాచారి, సుకుమారు ప్రేమ్ కుమార్, కృష్ణయ్య, నరసింహ, వెంకటయ్య రవీందర్ శంకర్, మంగలి నరసింహ, నిరంజన్ మల్లేష్, రాము, రమేష్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిరుద్‌రెడ్డి



మిడ్జిల్: పేదల సంక్షేమం కోసమే సోనియా గాంధీ 6 గ్యారంటీలు ప్రవేశపెట్టారని, తెలంగాణ రాష్ట్రంలో ఆరు గ్యారెంటీలు అమలు చసి తీరుతామని పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మిడ్జిల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంబడే ప్రజల వద్దకే పాలన పేరుతో గ్రామాలలో రచ్చబండ కార్యక్రమం పెట్టి ప్రజా సమస్యలను ప్రజల సమక్షంలోనే పరిష్కరించే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ప్రజలు ఎవరు కూడా అధికారుల వద్దకు వెళ్లకుండా అధికారులనే ప్రజల వద్దకు తీసుకొస్తామని హామీ ఇచ్చారు. ఒక్క అవకాశం కాంగ్రెస్ పార్టీకి ఇవ్వాలని ప్రజలను కోరారు. అంతకు ముందుకు అనిరుద్ రెడ్డికి మహిళలు బోనాలు, డప్పు



వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు .అనంతరం యూత్ కాంగ్రెస్ నాయకులు భారీ గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసి గౌస్ రబ్బాని, ఎంపీటీసీలు, మహ్మద్ గౌస్, నర్సింలు, రాజారెడ్డి, సర్పంచులు, జంగయ్య, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మల్లికార్జున్ రెడ్డి ,సాయిలు, విజయ్ కుమార్, వెంకటేష్ గౌడ్, ప్రశాంత్ రెడ్డి, బంగారు, అశోక్ కుమార్, ఉస్మాన్ , సత్యం గౌడ్ బీర్ల మల్లయ్య, బీరయ్య, పర్వతాలు, జహీర్, అంజి యాదవ్, ఆదాము, వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అన్ని గ్రామాల్లో పర్యటించిన అనిరుద్‌రెడ్డి

రాజపూర్ : మండలంలోని ప్రతి గ్రామం, ప్రతి తండాలలో ఎన్నికల ప్రచారంలో బాగంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జనంపల్లి అనిరుద్ రెడ్డి పర్యటించి అనంతరం ఆయన మాట్లాడుతూ అధికారంలోకి రాగానే ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలను వందశాతం పూర్తి చేస్తానని, ఆఫిడవిట్ పై సంతకం చేసిన అని తెలిపారు.

జాతీయస్థాయి కరాటే పోటీల్లో.. విద్యార్థుల ప్రతిభ

మహబూబ్ నగర్ : జాతీయ స్థాయి కరాటే పోటీలలో కింగ్ షోతో ఖాన్ విద్యార్థులు విజయం సాధించారని క్లబ్బు ఫౌండర్ జాంగిర్ భాషా ఖాదిరి తెలిపారు. సోమవారం పట్టణంలో పథకాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 26 27 తేదీలలో జడ్చర్ల పట్టణంలోని గౌడ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన 19 వా జాతీయస్థాయి ఇన్విటేషన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలు జరిగినట్లు తెలిపారు. ఈ పోటీలకు మహాత్మా గాంధీ స్కూల్ కి బ్రాంచ్ చెందిన కింగ్ షోతో ఖాన్ కరాటే అకాడమీ చెందిన విద్యార్థులు పాల్గొని బంగారు ,వెండి పథకాలు సాధించా రన్నారు. వీరిలో వైట్ బెల్ట్ క్యాటగిరిలో ఎండి ఓవైసీ, మేహ్విష ఖాన్ బంగారు పతకం బ్రౌన్ బెల్ట్ క్యాటగిరిలో ఎండి సుఫి యాన్ అలీ నవీన్ కుమార్ మహమ్మద్ సాబీర్ పాషా బంగారు పతకం ఎండి ఫర్హాన్ అలీ వెండి పథకం సాధించారు ఈ విద్యార్థులను క్లబ్బు సభ్యులందరూ కూడా ప్రత్యేకంగా అభినందించారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

బీఎస్పీతోనే పేదల సంక్షేమం

- బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి బొదిగలి శ్రీనివాస్
- మరికల్‌లో బీఎస్పీ భారీ ర్యాలీ



మరికల్ : మండల కేంద్రంలో బీఎస్పీతోనే పేద ప్రజలకు సంక్షేమం సాధ్యమని నారాయణపేట నియో జకవర్గం బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి బొదిగలి శ్రీనివాస్ అ న్నారు. సోమవారం మరికల్ మండల కేంద్రంలో బీఎస్పీ ఆధ్వర్యంలో ప్రధాన రహదారుల గుండా పలు వార్డులలో భారీగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మరికల్ మండల కేంద్రంలోని ఇందిరాగాంధీ చౌరస్తాలో ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో బడుగు, బలహీన వర్గాలను అభివృద్ధి పరిచేందుకు పలు సంక్షేమ పథకాలను రూపకల్పన చేయడం జరిగిందన్నారు. ఈ ఎన్నికల్లో బీఎస్పీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. నిరుపేదలను ఆదుకోవడంలో అధికార బీఆర్ఎస్ పార్టీ ఘోరంగా విఫలమైందన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ నారాయణపేట జిల్లా నాయకులు చంద్రయ్య , వెంకటేష్ , మండలంలోని వివిధ గ్రామా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

– కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి శ్రీహరి

ఊట్కూర్ : ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వండి గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని మక్తల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి శ్రీహరి అన్నారు. మండలంలోని బాపూర్ , వల్లంపల్లి గ్రామాలలో కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలోని గ్యారెంటీలపై ప్రజలకు వివరించారు. వల్లంపల్లిలో సమస్యలను పరిష్కరించడానికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు, స్థానిక నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక..



ఊట్కూర్ : మండలంలోని బిజ్వార్ గ్రామానికి చెందిన బీఆర్ ఎస్ సీనియర్ నాయకుడు వికలాంగుల రాజ్యాధికార ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి శ్రీహరి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ కండువా కప్పి మక్తల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాగేష్ గౌడ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి పార్టీ పటిష్టతకు అహర్ని శలు శ్రమిస్తున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ నాయకుల ప్రవర్తన నచ్చక తల్లి లాంటి పార్టీని వీడుతున్నందుకు బాధ కలుగుతుందన్నారు. వాకిటి శ్రీహరి గెలుపునకు దివ్యాంగుల తరపున మద్దతు తెలిపి గెలుపే లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందన్నారు.

కాంగ్రెస్ నాయకుల ఇంటింటి ప్రచారం

మరికల్ : మండలం కేంద్రంలో కురువ గేరి, గజ్జలమ్మ గడ్డ, అశోక్ నగర్, గుండె గేరి , జె మల్లయ్య, భూ సంరక్షణ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజలకు ఆరు గ్యారెంటీ పథకాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేస్తుందని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ కే నాగరాజ్, భూ సంరక్షణ కమిటీ సభ్యులు బి మల్లేష్, జి సుదర్శన్, వెంకటేష్, కే మహేష్, రామ కృష్ణారెడ్డి , మైనార్టీ నాయకులు వాడి నెంబర్ ఘోర కాజా, గొల్ల రాజు, కుమ్మరి శేఖర్, అన్వర్, మహమ్మద్, ఫాజల్ ,జాకీర్,మండల అధ్యక్షులు బి వీరన్న, సూర్య మోహన్ రెడ్డి, యూత్ అధ్యక్షులు అంజలి రెడ్డి, నారాయణపేట ఓబీసీ సెల్ అధ్యక్షులు గొల్ల కృష్ణయ్య, యువక మండలి ఆంజనేయులు శ్రీకాంత్ రెడ్డి , జి మల్లేష్, మహేష్, మరికల్ పట్టణ అధ్యక్షులు కె హరీష్ కుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షులు గుప చెన్నయ్య , ట్రైసన్ రఘు, బొంత మొగులయ్య, మల్లేష్, సోషల్ మీడియా అధ్యక్షులు ఆంజనేయులు జంగిడి రవి , కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పాము కాటుకు విద్యార్థి మృతి



ఊట్కూర్ : పాము కాటుకు విద్యార్థి మృతి చెందిన సంఘటన మండలంలోని అవుసలోనిపల్లి గ్రామంలో వెలుగులోకి వచ్చింది. గ్రామ స్తులు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. మండలంలోని అవుసలో ని పల్లి గ్రామా నికి చెందిన సాయి సైబన్ బాలప్ప లక్ష్మి కుమారుడు సయి నోల్ల శివకుమార్(23) తన సొంత పో లంలో అంచులు తీయడానికి వెళ్లి పనులు చేస్తుండగా పాము కాటు వేసింది. దీంతో ఏదో పురుగు అని నిర్లక్ష్యంగా పనిచేస్తూ వెళ్ళాడు. అనంతరం దాహం వేయడంతో పొలం నుంచి బయటికి వచ్చి నీళ్ల తాగి పనికి వెళ్తుండగా కింద పడిపోయాడు నోట్లో నుంచి నురుగు రావడంతో పక్కనే పొలం వద్ద విద్యుత్ మరమ్మతు పనులు పనిచేస్తున్న విద్యార్థి పెద్దనాన్న పడిపోవడాన్ని చూసి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. దీంతో అక్కడి నుంచి హుటాహుటీనా నారాయణపేట ఆసుపత్రికి తరలిస్తుండగా పెద్ద జట్రం గ్రామం వద్ద వాహనంలో మృతి చెం దాడు. దీంతో తిరిగి స్వగ్రామానికి తరలించి సోమవారం అంత్య క్రియలు నిర్వహించారు. ఏకైక కుమారుడు మృతి చెందడంతో తల్లిదం డ్రులతో పాటు కుటుంబ సభ్యుల రోధనలు చూసి గ్రామస్తులు కంటతడిపెట్టారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

గట్టు : మండలంలోని మాచర్ల, మిట్టదొడ్డి , ముచ్చంపల్లి గ్రామాల్లో సోమవారం బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి బండ్ల కృష్ణ మోహ న్‌రెడ్డి తరపున ఈవీఎం నమోనాతో ఇంటింటి ప్రచారంలో పాల్గొని కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం చేసిన అభి వృద్ధిని ప్రజలకు వివరించారు. రైతులకు 24 గంటల కరెంటు, ఇంటింటికీ మంచినీళ్లు,రైతు బంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, ఇలా అనేక సంక్షేమ పథకాలు తెలంగాణ ప్రభుత్వంలోనే అందుతు న్నాయని వివ రిం చారు. 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి బండ్ల కృష్ణమో హన్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.





బీఆర్ఎస్ పార్టీలో చేరిక..

గద్వాల జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గట్టు మండలం ఇందువాసి గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు పావని సిద్దు తిమ్మప్ప రాజు అంజన్న గోవిందు పవన్ నాగరాజ్ నెక్కిపక్కీరన్న శ్రీరామ్ మధు మహేష్‌లతో పాటు మరో 35 మంది గులాబీ గూటికి చేరారు. వీరికీ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జోరుగా కాంగ్రెస్ ప్రచారం

ధరూర్ : మండలంలో మర్లబీడులో మాజీ సర్పంచ్ బట్టి వీరప్ప ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఇంటింటా ప్రచారంలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి సరితకి ఓటేయాలని ఓట ర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా గడప గడప తిరుగుతూ ఆరు గ్యారంటీలను వివరి ంచారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వంద రోజుల్లో గ్యారెంటీ కార్డులో చెప్పిన ప్రకారంగా హామీలు అన్ని అమలు చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్ర మంలో ధరూర్ మండలం కేకేసీ అధ్యక్షుడు సీ.రాముడు మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు ప్రతి నెల రూ. 2500 లు రూ. 500 కి సిలిండర్ , ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, రైతు భరోసా పథకం కింద ప్రతి రూ.15000 లు రూ 12000, లు కౌలు రైతులు, వ్యవసాయ కూలీలకు వరి పంటకు రూ.500 బోనస్, గృహ జ్యోతి పథకం కింద ప్రతి ఇంటికి అవసరాలకు రూ.200 యూనిట్లు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇంటి పథకం ఇంటి స్థలం, గృహ నిర్మాణానికి రూ.5 లక్షలు అందించనున్నట్లు పేర్కొన్నారు. యువ వికాస్ పథకం కింద ప్రతి విద్యార్థికి ఐదు లక్షల విద్యా భరోసా కార్డు, చేయూత పింఛన్, ఆసరా పింఛన్ రూ. 4,000/-లకు పెంపు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధరూర్ మండల ఉపాధ్యక్షుడు బి.చిన్న మునిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు బీ. ఆనంద్ , ంందొడ్డి వెంకటేష్కు నర్సింలు , గంగ రాజు , కొతింటి పెద్దతి మారెడ్డి, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

గద్వాలలో జరిగిన సభకు తరలిన గట్టు మండల ప్రజలు



గట్టు : మండల కేంద్రంతో పాటు మండలంలోని మాచర్ల , ఇందువాసి, మిట్టదొడ్డి తదితర గ్రామాల నుంచి సోమవారం గద్వాలలో జరిగిన ప్రియాంక గాంధీ బహిరంగ సభకు ఆయా గ్రామాలనుంచి కాంగ్రెస్ కార్యకర్తలు, మహిళలు, యువకులు తరలి వెళ్లారు. మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా

- అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి గొంగళ్ల రంజిత్ కుమార్



ధరూర్ : నడిగడ్డ అభివృద్ధి చేసేందుకు తనను ఆశీర్వదించాలని అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి గొంగళ్ల రంజిత్ కుమార్ కోరారు. మంగళవారం గద్వాల మండలం పరుమాల, దౌదర్ పల్లి గ్రామాలలో మంగళవారం జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం చిన్నపాడు, పెద్దపాడు, గద్వాల మండలం ఈడిగోని పల్లి గ్రామాలలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో చేపట్టిన ఎన్నికల ప్రచారం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి గొంగళ్ల రంజిత్ కుమార్ హాజరై మాట్లాడారు. గద్వాల పట్టణంలోని పరుమాల, దౌదర్‌పల్లి గ్రామాల్లో ,నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో చేపట్టిన ఎన్నికల ప్రచార కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి గొంగళ్ల రంజిత్ కుమార్ హాజరై మాట్లాడుతూ ఆత్మగౌరవం, విద్య, వైద్యం అభివృద్ధి సంక్షేమం కోసం ప్రస్తుతం జరగబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా బహుజన నాయకుడికి ఒక్కసారి అవకాశం ఇస్తే గద్వాల కోటపైన బహుజన జెండా ఎగురవేసి గద్వాల అభివృద్ధికి బంగారు బాటలు వేసుకుందామన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి విచ్చే సిన గొంగళ్ల రంజిత్ కుమార్ కి గ్రామస్తులు ఘన స్వాగతం పలికి గజమాలతో సత్కరించారు. నడిగడ్డ అభి వృద్ధి కోసం ఒక్కసారి అవకాశం ఇచ్చి సింహం గుర్తుకు ఓటేసి ఆశీర్వదిస్తే అభివృద్ధి చేస్తానని అన్నారు. కుటుంబ పాలనలో నడిగడ్డకు అభివృద్ధి జరగలేదని, బంగ్లా కుటుంబ పాలనకు ఓటుతో బుద్ధి చెప్పి గద్దెదించాలని కోరారు. ఆయా కార్యక్రమాల్లో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు జిల్లా నాయకులు రంగస్వామి,ఆలూరు వెంకట్రాములు, మల్దకల్ మండల అధ్యక్షులు విష్ణు,ఉపాధ్యక్షులు ప్రేమ్ రాజ్, కార్యదర్శి తిమ్మప్ప, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు ఉప్పల జాన్ యాదవ్,కాకతీయ యూనివర్శిటీ విద్యార్థి నాయకుడు కొత్తపల్లి మధు, శాతవాహన యూనివర్శిటీ విద్యార్థి నాయకుడు మట్టెడ శ్రీధర్, మహాత్మా గాంధీ యూనివర్శిటీ విద్యార్థి నాయ కుడు మచ్చ గిరి,కపిల్ ,నగేష్,శంకర్‌లతో పాటు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేస్తా

- అవినోళ్ల వెంకటరామిరెడ్డి



ఊట్కూర్ : అవకాశం ఇస్తే.. అభివృద్ధి చేస్తానని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ మక్తల్ ఎమ్మెల్యే అభ్యర్థి గవినోళ్ల వెంకటరామిరెడ్డి అ న్నారు. సోమవారం మక్తల్ పట్టణంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేగా గెలిస్తే తను చేసే అభివృద్ధి పనులను వివరించారు. ఎమ్మెల్యేగా అవకా శం ఇవ్వాలని ఓటర్లను అభ్యర్థించారు.

అచ్చంపేట ఎమ్మెల్యేగా తనను గెలిపించాలి



నవ తెలంగాణ- అచ్చంపేట

ప్రభుత్వ సంక్షేమ పథకాలే ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తాయని, అచ్చంపేట ప్రజలు, రైతులు అందరూ ఆదరించి అసెంబ్లీకి పంపించాలని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గువ్వల బాలరాజు ప్రజలకు రైతులకు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా పదర మండల పరిధిలోని కోడోనిపల్లి గ్రామంలో గ్రామ వాస్తవ్యుడు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎర్ర నరసింహ తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అచ్చంపేట డివిజన్ పరిధిలోని ప్రతి సెంటు భూమికి సాగునీరు అందించడమే లక్ష్యంగా కృషి చేయడం జరుగుతుందని అందులో భాగంగానే ఉమామహేశ్వర ప్రాజెక్టు చెన్నకేశవ ప్రాజెక్టు పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. నరసింహ పార్టీ మారుతున్నారని వారిపై తప్పుడు ప్రచారం చేసిన కాంగ్రెస్ నాయకులపై మండిపడ్డారు. కాంగ్రెస్ అంటేనే ఒక విలువలు లేని పార్టీ అని, తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నారని విమర్శించారు. మీ అందరి ఆశీర్వాదంతో మరోసారి కారు గుర్తుపై ఓటు వేసి అచ్చంపేట ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మర్రి రోడ్డు షోను విజయవంతం చేయండి



తిమ్మాజిపేట : వేలాది మంది ప్రజలతో తిమ్మాజీ పేటలో నేడు నిర్వహించే బిఆర్ఎస్ రోడ్ షోను విజయవంతం చేయాలని బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జోగు ప్రదీప్ పిలుపు నిచ్చారు. మండల కేంద్రంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమ వారం వారు వైస్ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్ సర్పం చుల సంఘం అధ్యక్షుడు వేణుగోపాల్ గౌడ్ తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి జనార్దన్ రెడ్డి చేపట్టిన ప్రచార సరళి ఇప్పటికే ప్రతి గ్రామంలోని ప్రజలకు చేరుకుందని అన్నారు. మండలంలోని ఆయా గ్రామాల నుండి వేలాదిగా ప్రజలు మండల కేంద్రం తిమ్మాజిపేటకు తరలివచ్చి ఈ రోడ్ షోను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి జనార్దన్ రెడ్డి తాను ఎమ్మెల్యేగా గెలిస్తే నాగర్కర్నూల్ నియోజకవర్గాన్ని ఏ విధంగా అభివృద్ధి చేస్తాడో ప్రజలకు మరోసారి వివరిస్తాడని ఆయన అన్నారు.సమావేశంలోమాజీ ఎంపీటీసీ పర్వవేది నాయకులు శివ వున్నారు.

రైతుల జీవితాలతో కాంగ్రెస్ చెలగాటం : సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

నవతెలంగాణ- వనపర్తి

రాష్ట్రంలోని 2.5 కోట్ల రైతు కుటుంబాల జీవితాలతో కాంగ్రెస్ చెలగాటం ఆడుతోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, వనప:ర్తి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. రైతులకు రైతుబంధు అందకుండా కాంగ్రెస్ పార్టీ కుట్రలపై మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నిప్పులుచెరిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ లబ్ది తప్ప కాంగ్రెస్ పార్టీకి ఏమీ పట్టవన్నారు.నాడు తెలంగాణను ఎండబెట్టి సర్వనాశనం చేసిందన్నారు. నేడు తెచ్చుకున్న తెలంగాణను ఆగం చేయాలని చూస్తున్నదన్నారు. తాత్కాలికంగా కాంగ్రెస్ రైతుబంధును అడ్డుకోగలదేమో, డిసెంబరు 3 తర్వాత అడ్డుకోలేదన్నారు. నిస్సిగ్గుగా కాంగ్రెస్ రాజకీయాల కోసం అవరోధాలు సృష్టిస్తున్నదన్నారు. వ్యవసాయరంగాన్ని నిలబెట్టాలన్న సదుద్దేశంతో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రపంచంలోనే తొలిసారి రైతుబంధు పథకాన్ని తీసుకువచ్చి రైతులకు అండగా నిలుస్తున్నారు. కోటి 50 లక్షల ఎకరాలకు 11 విడతలుగా రైతుబంధు అమలు చేస్తున్నామన్నారు. తెలంగాణలో వ్యవసాయం స్థిరపడ్డది, బలపడ్డదన్నారు. ఎన్నికల కోసం రైతులు వ్యవసాయం అపలేరు .. రైతులకు కాంగ్రెస్ అన్యాయం చేస్తున్నదన్నారు.కాంగ్రెస్ నాయకుల మాటల్లో తెలంగాణ వ్యవసాయం మీద, తెలంగాణ రైతుల మీద కక్ష్య కనిపిస్తున్నదన్నారు. కాంగ్రెస్ నేతలు పథకాలను ఆపగలరేమో కానీ ప్రజలు ఎన్నుకునే కేసీఆర్ ప్రభుత్వాన్ని అడ్డుకోలేరన్నారు.

డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో ఎన్నికల ఏర్పాట్లపై సమీక్ష

వనపర్తి : రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో ఎన్నికల ఏర్పాట్లను వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సోమవారం సమీక్షించారు. చిట్యాలలోని ఏ ఎం సి వ్యవసాయ మార్కెట్ గోదాములో ఎన్నికల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ రోజు సెక్టోరియల్ అధికారులకు, ప్రొసీడింగ్ అధికారులకు, సహాయక ప్రొసీడింగ్ అధికారులకు రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో కావలసిన ఏర్పాట్లును చెయాలన్నారు. సెంటర్లోబరికెట్ల ఏర్పాటు, విద్యుత్ సరఫర, టేబుల్లు, కౌంటర్ల ఏర్పాటు, వాహనాల పార్కింగ్, వాహనాల రవాణా సజావు గా జరగాలన్నారు. ఎన్నికలలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి భోజన సదుపాయం ఏర్పాట్లు చేయాలన్నారు. సిబ్బందికి కావలసిన మౌలిక సదుపాయాలు ఉండేలా అన్ని ఏర్పాట్లను చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్శనలో వనపర్తిలో రిటర్నింగ్ అధికారి ఎస్.తిరుపతి రావు, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకు కాంగ్రెస్ ప్రచారం..

ఊరుకొండ : ఊరుకొండ మండల పరిధిలోని జకినాలపల్లి గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ ప్రచారాన్ని సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి, ఎంపీటీసీ పోలే బంగారమ్మ శంకర్ లు ముమ్మరంగా కొనసాగించారు. కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తామని వారు అన్నారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో భాగంగా ఊరుకొండ మండల పరిధిలోని జకినాలపల్లి గ్రామంలో జడ్చర్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జనంపల్లి అనిరుద్ రెడ్డి గారిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి, ఎంపీటీసీ పోలే బంగారమ్మ శంకర్ లు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చే ఆరు గ్యారంటీలను ప్రజలు గుర్తించాలని అన్నారు. తెలంగాణ తెచ్చిన.. ఇచ్చిన గొప్ప నాయకురాలు సోనియాగాంధీని ప్రజలందరూ గుర్తించాలని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు తగిన న్యాయం జరుగుతుందని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ శ్యాంసుందర్ రెడ్డి, కాజా, ఇదమయ్య జంగయ్య, నాయకులు పాల్గొన్నారు.

బిజెపికి ఓటేస్తే బీఆర్ఎస్‌కు వేసినట్లే

- కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే ప్రజలకు మేలు
- కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి



నవతెలంగాణ -కల్వకుర్తి

కల్వకుర్తి నియోజకవర్గంలో దొంగ ఏడుపు ఏడుస్తున్న బిజెపి అభ్యర్థి ఆచారికి ఓటేస్తే అది సీఎం కేసీఆర్ కు వేసినట్లేనని కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. బిజెపి, బీఆర్ఎస్ పార్టీల నాయకులు, కాంగ్రెస్ ను ఓడిం చేందుకు కుమ్మక్కయ్యారని ఆయన అన్నారు. ఆమనగల్లు మండలంలోని మేడిగడ్డ తాండ, శంకర్ కొండ తాండ, సాలార్పూర్ తదితర గ్రామాలలో సోమవారం ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. కల్వకుర్తి నియోజక వర్గంలో కొంతమంది అధికార పార్టీ నాయకులు టిఆర్ఎస్ కు ఓటు వేయకపోతే బిజెపికి ఓటు వేయండి అంటూ ప్రచారం చేస్తున్నారని ఆయన గుర్తు చేశారు. కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్న వారికి తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజాసేవ చేయడానికి రాజకీయాలలోకి రావడం జరిగిందని అన్నారు.



ఎమ్మెల్సీ పదవిని త్యాగం చేసి సొంత ప్రాంతానికి నా వంతు సహాయ సహకారం అందించాలని ఉద్దేశంతో ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఓటమి భయంతో బిజెపి బీఆర్ఎస్ నాయకులు నాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని వాటిని ప్రజలే ఓటు అనే ఆయుధం ద్వారా తిప్పి కొట్టాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు సాగునీరు అందించడమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని ఆయన తెలిపారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన వెంటనే కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి సంబంధించిన పనులు నూటికి నూరు శాతం పూర్తి చేయిస్తానని, అదేవిధంగా పాలమూరు ఎత్తిపోతల పథకం ద్వారా మిగతా ప్రాంతంలోని అన్ని గ్రామాలకు సాగునీరు అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. అధికార పార్టీ నాయకులు ప్రజలను మరోసారి మభ్యపెట్టి అధికారంలోకి రావాలని చూస్తున్నారని వారి మాటలు నమ్మి మోసపోవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కౌలు రైతులకు సైతం రైతుబంధు చేస్తామని గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట తప్పిన అధికార పార్టీ నాయకులకు ప్రజలు బుద్ధి చెప్పాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

-కల్వకుర్తిలో పరిశ్రమలు స్థాపిస్తా

నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కల్వకుర్తి ప్రాంతంలో పరిశ్రమలు స్థాపించేందుకు కృషి చేస్తానని కసిరెడ్డి అన్నారు. హైదరాబాద్ కు ఈ ప్రాంతం అతి సమీపంలో ఉన్నందున పరిశ్రమలు ఏర్పాటుకు మంచి అవకాశాలు ఉన్నాయని ఆయన తెలిపారు. ఇక్కడ వివిధ రకాల పరిశ్రమలు స్థాపిస్తే నిరుద్యోగ యువతీ యువకులకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు లభించి ఉపాధి దొరుకుతుందని అన్నారు.

-ప్రతి ఒక్కరికి నాణ్యమైన విద్య అందిస్తా

నియోజకవర్గంలోని ప్రతి మండలంలో కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ విద్యాసంస్థలు ఏర్పాటుచేసి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేస్తానని ఆయన చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రస్తుతం విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతాన్ని విద్యాపరంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు.

-50 వేల మెజార్టీతో విజయం సాధిస్తా

కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న నేను ఈ ఎన్నికలలో దాదాపు 50 వేల మెజార్టీతో విజయం సాధిస్తానని అన్నారు. బిజెపి, బీఆర్ఎస్ పార్టీల అభ్యర్థులకు 50 శాతం ఓట్లు వస్తే నాకు మిగతా 50 శాతం ఓట్లు వస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. నేను ఎమ్మెల్యేగా ఎన్నికైతే అభివృద్ధి జరుగుతుందని నమ్మకంతో ప్రజలంతా నాకు అండగా నిలుస్తున్నారని అన్నారు. ఎవ్వరు ఎన్ని ప్రలోభాలకు గురిచేసిన వారిని ప్రజలు నమ్మే స్థితిలో లేరని గుర్తు చేశారు.

ఓటుతో రాష్ట్ర భవిష్యత్తు ఉంది : జూపల్లి



నవతెలంగాణ- వీపనగండ్ల

ఓటుతో రాష్ట్ర భవిష్యత్తు దాగి ఉందని అమ్ముకోవద్దని అని కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మండల కేంద్రంతోపాటు, కల్వరాళ్ల గ్రామాలల్లో కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని మహిళలు, కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు దశాబ్ద కాలం కాంగ్రెస్ పార్టీ పేదలకు భూములు, ఇండ్ల స్థలాలు ఇండ్లు నిర్మించి ఇవ్వడం జరిగిందన్నారు. వీపనగండ్ల గ్రామంలో ప్రజలకు, రైతులకు త్రాగునీరు, సాగునీరు లేక ఇబ్బందులు ఎదుర్కొంటుంటే తన హయాంలో కే ఎల్ఐ ఎత్తిపోతల పథకం ద్వారా ఉమ్మడి జిల్లాలో రైతులకు సాగు తాగునీరు అందించడం జరిగిందన్నారు. మేధావులు ఉండే రాజ్యసభకు తన మోచేతి నీళ్ల తాగే సంతోష్ కు రాజ్యసభ పదవి ఇవ్వడం జరిగిందని రాష్ట్రంలో మేధావులు కెసిఆర్ కు దొరకలేదని ప్రశ్నించారు కొల్లాపూర్ నియోజక వర్గంలో ఏం చేశారని కొంతమంది సన్యాసులు నన్ను విమర్శిస్తు న్నారని నేను చేసిన అభివృద్ధి పనులు ఒక క్యాలెండర్నుగా రూపొందించి గ్రామాలల్లో పంచడం జరిగిందని క్యాలెండర్ చూసి తెలుసుకోండి అని సవాల్ విసిరారు వీపనగండ్లలో విద్యుత్ అధికారులు రైతులు కరెంటు బిల్లులు కట్టలేదని స్టార్టర్లు తీసుకొచ్చి విద్యుత్ కార్యాలయంలో పెట్టితే రైతులు కట్టలేరని పంటలు పండిన తర్వాత బిల్లులు కడతారని అధికారులకు విన్నవించిన ఒప్పుకోకపోవడంతో రైతుల పక్షాన నిలబడి ఆందోళన పోరాటం నిర్వహించి జైలుకు వెళ్లడం జరిగిందన్నారు. జైల్లో ఉన్న తనను దిగ్వంత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వచ్చి మన ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులకు ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. 30న నిర్వహించే ఎన్నికల్లో చెయ్యి గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మాజీ మండల రైతు బంధు అధ్యక్షులు వల్లభాపురం నారాయణరెడ్డి, ఎత్తం కృష్ణయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డాక్టర్ గోదాల బీరయ్య యాదవ్, మండల సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి , మాజీ సర్పంచ్ గంగిరెడ్డి, వైయస్ వెంకటయ్య, వెంకట్ రెడ్డి, ఎస్ రవీందర్ రెడ్డి, నక్క విష్ణు, కావలి మహేష్, వెంకట్ రెడ్డి, గోపి, వెంకట రాజయ్య , వెంకటేష్, చక్ర వెంకటేష్, జగదీశ్వర్ రెడ్డి, హుస్సేన్, పెంటయ్య, నరసింహ, తిరుపతయ్య అఖిల్ ,తదితరులు పాల్గొన్నారు

అచ్చంపేటలో బిజెపి అంతంత మాత్రమే...?

- ఎన్నికల ప్రచార సభ నిర్వహించలేని దుస్థితి.
- కన్నెత్తి చూడని రాష్ట్ర క్యాడర్ నాయకులు.

నవతెలంగాణ- అచ్చంపేట

ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ (బిజెపి) ప్రభావం అంతంత మాత్రమే ఉంటుందని రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు. రేపటికి ప్రచారం ముగుస్తుంది. బిజెపి ఎన్నికల ప్రచార సభ నిర్వహించలేదు. రాష్ట్ర క్యాడర్ నాయకులు నల్లమల్ల ప్రాంతం అచ్చంపేట వైపు కన్నెత్తి చూడడం లేదు. ఉమ్మడి జిల్లాలో నారాయణపేట , మక్తల్, గద్వాల, మహబూబ్ నగర్, కొల్లాపూర్, కల్వకుర్తి నియోజకవర్గాలలో బిజెపికి ప్రజలలో మంచి ఆదరణ ఉందని కేంద్ర, రాష్ట్ర అగ్ర నాయకులు భావిస్తున్నారు . ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా బీజేపీ జాతీయ అధ్యక్షులు నడ్డా, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, నితిన్ గడ్కారీ , బండి సంజయ్, ఈటల రాజేందర్ అగ్ర నాయకులు ఉమ్మడి జిల్లాలో పైన చెప్పిన నియోజకవర్గాలలో ఎన్నికల ప్రచార సభలు నిర్వహిస్తున్నారు.అచ్చంపేట అసెంబ్లీ మెంటలో 14 మంది



అభ్యర్థులు బరిలో ఉన్నారు. ప్రధానంగా టిఆర్ఎస్, కాంగ్రెస్, బహుజన సమాజ్ పార్టీ ఎన్నికల మహాసభలు నిర్వహించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ , పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి , బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్నారు. అచ్చంపేటలో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి సతీష్ మాదిగ పోటి చేస్తున్నప్పటికీ బిజెపి అగ్ర నాయకులు అచ్చంపేట వైపు కన్నెత్తి చూడడం లేదు. దీంతో నల్లమందులో కమలం వికసిస్తుందని భావించిన బిజెపి నాయకులు, కార్యకర్తలు నిరుత్సవంగా ఉన్నారని తెలుస్తుంది.

వివాదరహితుడు జైపాల్ యాదవ్ గెలుపు ఖాయం

- కల్వకుర్తిలో ఊహించని ప్రగతి..
- తొమ్మిదిన్నర ఏళ్లలో నాలుగు వేల కోట్లకు పైగా నిధులతో పనులు..
- ప్రగతిని చూపి ఓట్లు అడుగుతున్న జైపాల్ యాదవ్..
- బీఆర్ఎస్ ప్రచారానికి భారీ స్పందన
- పల్లె పల్లెలో జైపాల్ యాదవ్ వెలుగులు



నవ తెలంగాణ - మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

కల్వకుర్తి నియోజకవర్గంలో ఊహించని అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ చేపట్టారు. అనడంలో ఎలాంటి సందేహం లేదు. ప్రభుత్వం ద్వారా అంది వచ్చిన మిషన్ కాకతీయ, రైతుబంధు, ట్రాక్టర్ల పంపిణీ, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి తాగునీరు లాంటి కార్యక్రమాలను విజయవంతంగా చేపట్టడమే కాకుండా తెలంగాణలోని అత్యధికంగా ముఖ్యమంత్రి సహాయ నిధిని అందజేసిన ఘనతను ఆయన సాధించారు. ఎన్నో ఏళ్లుగా నిర్మాణానికి దూరంగా ఉన్న రఘుపతిపేట కల్వకుర్తి మద్దెల ఉన్న దుందుభి నది వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారు. ప్రభుత్వం నుండి నిధులు రాబట్టడంలో ఆయన ముందు వరుసలో ఉన్నారు. తర్వాత ఆయన హయాం లో అనేక అభివృద్ధి కార్యక్ర మాలు నిర్మాణం పూర్తి చేసుకున్నాయి. ఒక ఎమ్మెల్యే హయాంలో ఇన్ని పనులు జరగడం నిజంగా సంచలనమే. ఈ పనితనమే తనకు విజయాన్ని అందిస్తుందని ఆయన నమ్ము తున్నారు. అదే ఆయుధంగా ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఎవరెన్ని దుష్ప్రచారాలు చేసిన ప్రజలు తన వైపే ఉన్నారని, ఎన్నికల్లో తన విజయం ఖాయమని ఆయన చెపుతున్నారు.

వ్యూహం మార్చిన జైపాల్ యాదవ్

ఒక మౌనం ఉపద్రవం లాంటిది. ఒక నిశ్శబ్దం ఎంతో భయంకరమైనది. సరైన సమయంలో నిశ్శబ్దం వీడితే వాటి కథే వేరు. కల్వకుర్తి అసెంబ్లీ ఎన్నికల్లో జయపాల్ యాదవ్ నిశ్శబ్దం వెనుక పెద్ద ప్రళయమే ఉందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఎన్నికల్లో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ వ్యూహాన్ని మార్చారు ఎవరికి అర్థం కాని రీతిలో గెలుపు కోసం వ్యూహాలు రచిస్తున్నారు. పోలింగ్ తేదీ ఇంకా మరో మూడు రోజులు ఉండగా. ఎక్కడ తగ్గకుండా శ్రేణులను అప్రమత్తం చేసి ప్రజలతో సత్సంబంధాలు ఉండేలా ముందుకు కదులుతున్నారు. ప్రచారానికి పెద్దపీట వేసి అంతర్గతంగా సమీకరణలు చేస్తున్న బిఆర్ఎస్ శ్రేణులు ప్రత్యర్థులకు గుండెల్లో దడ పుట్టిస్తున్నారు. నామినేషన్ వేసినప్పటినుండి ఇప్పటివరకు ఆయన ప్రచారానికి ఎక్కువ సమయం అంకితమైపోయారు. అనవసరమైన ఆర్భాటాలకు హంగులకు ఆయన గురి కాలేదు.. కేవలం తన అభివృద్ధి మంత్రాన్ని మాత్రమే ఉపయోగిస్తున్నారు. ఏ ఊరికి ఏం చేశారు? ఎంత చేశారు? లెక్కలతో సహా ప్రజలకు వివరిస్తున్నారు. గడపగడపకు రోజువారిగా తిరుగుతున్నాయి. అవునన్నా కాదన్న బీఆర్ఎస్ మున్సిపాలిటీలో పట్టు నిలుపుకోవడం ఖాయమని విశ్లేషకులు అంటున్నారు..

ఉద్యమ నాయకునికి ఎదురుగాలి

- అచ్చంపేటలో వెనకబడిన బీఆర్ఎస్
- దూసుకపోతున్న హస్తం

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించి రాష్ట్రాన్ని సాధించిన నాయకుల్లో ముఖ్యులు అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు. రాష్ట్రం సాధించిన తర్వాత 2014,18లో జరిగిన శాసన సభ ఎన్నికల్లో ఆయన విజయం సాధించారు. బీఆర్ఎస్ అదిష్టానంతో మెప్పు పొంది ప్రభుత్వ చీఫ్‌విప్ అయ్యారు. తాజా ఎన్నికల్లో కాంగ్రెస్ హవా నడుస్తున్నట్లు తెలుస్తోంది.రెండు సార్లు ఓటమి పాలైనా వంశీకృష్ణను ఈసారి ఎలాగైనా గెలిపించాలని ఓటర్ల మనోగతం.ఉప్పునుంతలలో జరిగిన కాంగ్రెస్ సభకు వచ్చిన ఓటర్లు బీఆర్ఎస్ నాయకులపైవ విమర్శలు గుపిస్తున్నారు. స్వచ్ఛందంగా అధికార పార్టీపై విరుచుక పడుతున్నారు. ముఖ్యంగా ఎమ్మెల్యే గువ్వల బాలరాజు వ్యక్తిగత వ్యవహర శైలీపై మండిపడుతున్నారు.



ప్రజాసంబందాల తీరు, కార్యకర్తలతో ఆయన మాటలు అవమానకరంగా ఉన్నాయి. సంక్షేమ పథకాల విషయంలో అడగడానికి సైతం ఓటర్లు బయ పడుతున్నారు. 10 ఏళ్ల పాలనపై అచ్చంపేటలో ప్రజలు అసంతృపిని వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆయన తన వ్యవహార శైలీ మార్చుకోకపోతే ప్రజలే తగిన గుణపాటం చెబుతారని కాంగ్రెస్ శ్రేణులు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

తగ్గిదేలే





నవ తెలంగాణ మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నేటి సాయంత్రం తో ప్రచారం ముగియ నుండగా రాజకీయ పార్టీలు తమ ఆది నాయకులను రంగంలోకి దించుతున్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి ఏఐసిసి ముఖ్య కార్యదర్శి ప్రియాంక రాహుల్ గాంధీ పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి తో పాటు జాతీయ అధ్యక్షులు మల్లికార్జున కార్గే తో నేడు కోస్గి గద్వాలలో జరిగే భారీ బహిరంగ సభలో ప్రసంగించారు. బిజెపి సైతం అమిత్ షా ఈటెల నడ్డాలతో ప్రచారం చేసి అనేక వాగ్దానాలను ఇస్తున్నారు. బిఆర్ఎస్ నుండి ఇప్పటికే కేసీఆర్ కేటీఆర్ తో పాటు మంత్రులు విస్తృత పర్యటనలు చేశారు. పర్యటనలో ఒకరిపై ఒకరు విమర్శనాస్త్రాలను సంధి స్తున్నారు. ముఖ్యంగా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో కాంగ్రెస్ దూకుడు ప్రదర్శిస్తుంది. 14 అసెంబ్లీ నియోజకవర్గాలలో అన్నింటిని అష్టగతం చేసుకోవాలని పక్క ప్లాన్ తో ముందుకు కదులుతున్నారు. నీళ్ల నిధులు నియామకాల పేరుతో సాధించుకున్న రాష్ట్రంలో అధికార బిఆర్ఎస్ పూర్తిగా విఫలమైందని కాంగ్రెస్ విమర్శిస్తుంది. పదేళ్ల కాలంలో ఉద్యోగాల నోటిఫికేషన్ల విషయంలో ఒక్కటి కూడా పారదర్శకంగా విడుదల చేయలేదు. ఉన్నత విద్య నభ్యసించి ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతను మోసం చేసిందని వారు అంటున్నారు. రెండు రాష్ట్రాల మధ్య వివాదములో ఉన్న నీటి పంపకాల లోనూ నిర్లక్ష్యం వహిస్తుందని నిరుద్యోగ భృతి రుణమాఫీ దళితులకు మూడెకరాల భూమి వంటివి ఎందుకు అమలు చేయడం లేదని వారు ప్రశ్నిస్తున్నారు.

ఉమ్మడి రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ 60 సంవత్సరాలు పరిపాలించిందని కనీస సౌకర్యాలను ఎందుకు పూర్తి చేయలేక పోయిందో చెప్పాలని బిఆర్ఎస్ నిలదీస్తోంది. 15 రోజులకు ఒకసారి తాగునీరు వచ్చే దశ నుండి నేడు ప్రతిరోజు ఇంటింటికి స్వచ్ఛమైన నీరు అందిస్తున్నామని గుర్తు చేస్తున్నారు. 24 గంటల ఉచిత విద్యుత్తు ఇవ్వలేని కాంగ్రెస్ పార్టీకి ఓటు అడిగి హక్కులేదని అంటున్నారు. యూరియా కొరత తో పాలమూరు రైతులు విలవిల లాడ పోయే వారని వారు అంటున్నారు. మరొకసారి అవకాశం కల్పిస్తే ఇచ్చిన వాగ్దానాలు మొత్తాన్ని అమలు చేస్తామని భరోసానిస్తున్నారు. మరో జాతీయ పార్టీ బీజేపీ సైతం ప్రజలకు చేరువయ్యేందుకు ప్రయత్నిస్తున్నారు.ముఖ్యంగా కాంగ్రెస్ బీఆర్ఎస్ లను టార్గెట్ చేసి మాట్లాడుతున్నారు.. హిందువుల కోసం పనిచేసే ఏకైక పార్టీ బిజెపిని అని వారు అంటున్నారు. కులమతాల మధ్య చిచ్చుపెట్టి మరోసారి అధికారంలోకి రావాలని అంచనాలు వేస్తున్నారు. బీఎస్పీ, జనసేన స్వతంత్ర అభ్యర్థుల సైతం ప్రచారంలో తల మునుకలయ్యారు. అధికార బీఆర్ఎస్ కాంగ్రెస్ లను మడత పెట్టి విమర్శిస్తున్నారు. అధికారంలో ఉన్నవారు ఇచ్చిన హామీలను మార్చారు. మాకు అవకాశం ఇవ్వాలని డీఎస్పీ, జనసేన స్వతంత్ర అభ్యర్థులు కోరుతున్నారు. జాతీయ పార్టీలకు దీటుగా ప్రచారం చేస్తూ ప్రధాన పార్టీల నాయకులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నారు.

పత్తి చేనులో బీఆర్ఎస్ పచారం



నవతెలంగాణ- బాలానగర్

ఈనెల 30వ తారీఖున జరగబోయే శాసనసభ ఎన్నికలకు జడ్చర్ల నియోజకవర్గం టిఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కోసం రాజాపూర్ జెడ్పిటిసి కాట్రావత్ మోహన్ నాయక్ సోమవారం పత్తి చేనులో పనిచేస్తున్న కూలీల వద్దకు వెళ్లి కారు గుర్తుకే ఓటేసి జడ్చర్ల అభ్యర్థి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మోహన్ నాయక్ సభ్యులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకే ఓటేసి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరారు. నాయన వెంట మండల బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

అభివృద్ధిని చూసి మరోసారి ఆశీర్వదించండి



నవతెలంగాణ -కల్వకుర్తి

10 సంవత్సరాల లో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి మరోసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వాలని పార్టీ అభ్యర్థి జైపాల్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. కల్వకుర్తి మండలంలోని తిమ్మరాశి పల్లి, జంగారెడ్డిపల్లి, ఎల్లికల్ తదితర గ్రామాలలో సోమవారం స్థానిక నాయకులతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో పార్టీ నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేశారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మరోసారి అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. కాంగ్రెస్, బిజెపి నాయకుల మాయమాటలు నమ్మి మోసపోతే నియోజకవర్గం అన్ని రంగాలలో వెనుకబడి పోతుందని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి బీఆర్ఎస్ ద్వారానే సాధ్యమవుతుందని అన్నారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు అధికార పార్టీపై విమర్శలు చేస్తూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని, వారి మాటలను నమ్మి మోసపోవద్దు అని విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ సత్యం, మాజీ జెడ్పిటిసి బాలస్వామి గౌడ్, వైస్ ఎంపీపీ కొండూరు గోవర్ధన్, మార్కెట్ చైర్మన్ విజయ్ గౌడ్, స్థానిక ప్రజాప్రతినిధులు అధికార పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మరోసారి అవకాశం ఇవ్వండి

- పెబ్బేరు పట్టణంలో మంత్రి నిరంజన్ రెడ్డి సమక్షంలో భారీగా చేరికలు

నవతెలంగాణ - పెబ్బేరు



వనపర్తి నియోజకవర్గం లో తాను చేసిన అభివృద్ధి కళ్ళముందే కనిపిస్తుందని మరోసారి అభివృద్ధిని చూసి అవకాశం ఇవ్వాలని టిఆర్ఎస్ అభ్యర్థి మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రజలను కోరారు. ఆదివారం పెబ్బేరు పురపాలక కేంద్రంలో మంత్రి నిరంజన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్, బిజెపి పార్టీల నుండి భారీ ఎత్తున టిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి మంత్రి కండువాలు కప్పి ఆహ్వానించారు. కన్యకా పరమేశ్వరి ఆలయంలో మంత్రి నిరంజన్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సంత స్థలంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సాగర సంగం, కటికే సంఘం నాయకులు పెద్ద ఎత్తున టిఆర్ఎస్ లో చేరారు. వైస్ ఎంపీపీ కోట్ల బాలచంద్రారెడ్డి ఆధ్వర్యంలో వైశాఖపూర్ కు చెందిన కాంగ్రెస్ యువజన సంఘం నాయకులు టిఆర్ఎస్ లో చేరారు. పెబ్బేరు విశ్రాంతి ఉపాధ్యాయులు గుండ్రాతి ఎల్లన గౌడు వారి అనుచరులు టిఆర్ఎస్ లో వారి నివాసంలో చేరారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఏ పార్టీ వారు అని చూడకుండా అన్ని వర్గాల ప్రజలకు గత ఐదేళ్లలో న్యాయం చేశానని అన్నారు. అభివృద్ధిలో వనపర్తి నియోజకవర్గం రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చానని చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు ఓటు వేయాలన్నారు. టిఆర్ఎస్ సంక్షేమ ఫలాలు అన్ని కుటుంబాలకు చేరాయని మరోసారి అవకాశం ఇస్తే రాష్ట్రంలోనే వనపర్తిని అగ్రస్థానంలో నిలుపుతానన్నారు. ప్రతిపక్ష పార్టీల కల్లబొల్లి మాటలు నమ్మకుండా అభివృద్ధిని కొనసాగించేందుకు టిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టాలన్నారు. ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు శక్తి వంచన లేకుండా టిఆర్ఎస్ పార్టీని అధిక మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి, వైస్ చైర్మన్ కర్ర స్వామి, కౌన్సిలర్లు పార్వతి మహేందర్, ఎల్లారెడ్డి, రామకృష్ణ, గోపి, మండల పట్టణ పార్టీ అధ్యక్షులు వనం రాములు, దిలీప్ కుమార్ రెడ్డి, అధ్యక్షులు జి కోదండ రామిరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ జి బుచ్చురెడ్డి,శ్యామల, నాయకులు ఈశ్వర్, మేకల ఎల్లయ్య, వేణు యాదవ్, విశ్వరూపం, వేణు,పుట్ట బాలరాజు, ముస్తాక్,మజీద్, జ్యోతి, భారతి, ఎల్ల స్వామి, బలరాం నాయుడు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ

6

సమగ్ర తెలుగు దినపత్రిక

నాగర్ కర్నూల్

మంగళవారం | నవంబర్ 28 2023 | www.navatelangana.com

బీఆర్ఎస్‌ను గెలిపించుకోవాలి

నవతెలంగాణ- కొల్లాపూర్

సంక్షేమ పథకాలు ఇలాగే కొనసాగాలంటే బీఆర్ ఎస్‌ను గెలిపించు కోవాలని మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డి అన్నారు. సోమవారం అభివృద్ధి చేసే బీరం హర్షవర్ధన్ రెడ్డి కే మా మద్దతు అంటూ కలిసి అడుగులు వేస్తున్న కొల్లాపూర్ టౌన్ ప్రజలు సబ్బండ వర్ణాల అభివృద్దే లక్ష్యంగా సంక్షేమ పథకాలు అమలు చేసి,రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిన బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాల ప్రజలను కోరుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించిన మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డి గత నాయకులు ఓట్లప్పుడు మాత్రమే వచ్చి మాయ మాటలు చెప్తారని కరోనా సమయంలో కానరాని వారు ఈరోజు కల్లబొల్లి మాటలు చెప్తారని వారికి మీ ఓటుతో తగిన



బుద్ధి చెప్పాలన్నారు. సంక్షేమ పథకాలు ఇలాగే అమలు కావాలంటే.బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని .కేసీఆర్ పరిపాలనలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో ఎంతో అభివృద్ధి చెందిందని తెలిపారు.మరొక్కసారి బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తె.. మేనిఫెస్టోలో చెప్పినట్టు పేదలకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు.ఈ ఎన్నికల ప్రచారంలో ,బీఆర్ఎస్ నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు, కొల్లాపూర్ టౌన్ ప్రజలు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను పరిశీలన

నవతెలంగాణ- కందనూలు

నాగర్ కర్నూల్ కలెక్టరేట్లో జరుగుతున్న పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను సోమవారం అదనపు కలెక్టర్, కొల్లాపూర్ రిటర్నింగ్ అధికారి కుమార్ దీపక్ పరిశీలించారు. నాగర్ కర్నూల్ కొల్లాపూర్ నియోజకవర్గాల పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ సరళిని ఆయన పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గాల వారీగా నమోదు చేసుకున్న వారికి ఫోన్ ద్వారా సమాచారం అందించి పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేలా చూడాలని ఆదేశించారు. ఈనెల 28వ తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. 29వ తేదీ నుండి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు ఎన్నికల సిబ్బంది హాజరవుతారు కాబట్టి 28వ తేదీ వరకే పూర్తి చేయాలని సూచించారు.

కాంగ్రెస్‌లోకి చేరికలు

నవతెలంగాణ- కోడేరు

మండల కేంద్రానికి చెందిన గుట్ట కాలనీ యువకులు సోమవారం కోఆప్షన్ సభ్యుడు అబ్దుల్ కరీం, జగదీశ్వరరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ద్వారానే పేదలకు ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని, నిరుద్యోగులకు ఉద్యోగాలు, రుణమాఫీ అందుతు ందన్నారు. కాబట్టి కాంగ్రెస్ పార్టీని ఆదరించి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జూపల్లి కృష్ణారావును గెలిపించాలని వారు కోరారు.

ఎస్‌జిఎఫ్‌కు తైక్వాండో విద్యార్థులు ఎంపిక

నవతెలంగాణ- కందనూలు

నాగర్ కర్నూల్ లో స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో జిల్లాస్థాయి తైక్వాండో టోర్నమెంట్లో క్యోరుగి విభాగంలో అండర్ 14 అండర్ 17 విభాగాల్లో బాల బాలికలను.గెలుపొందిన విద్యార్థులను ఎంపిక చేశారని నాగర్ కర్నూల్ జిల్లా ఎస్ జి ఎఫ్ సెక్రటరీ పాండు అన్నారు.ప్రసాద్ గౌడ్ ముఖ్య అతిథులుగా విచ్చేసి తైక్వాండో పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్‌జిఎఫ్ సెక్రటరీ మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో ప్రతి ఒక్కరు మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలి అని సూచించారుఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా తైక్వాండో జర్నల్ సెక్రెటరీ మాస్టర్ రవికుమార్. ట్రెజరర్ మాస్టర్ స్వాతి రామకృష్ణ వెంకటస్వామి.జాంగిర్. అశోక్. చందు. నాగరాజు. శ్రీనివాసులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ తోనే పేదలకు మేలు

నవ తెలంగాణ -వంగూరు

వంగూరు మండలంలోని సర్వారెడ్డిపల్లి వంగూరు ఉల్లంపల్లి కొండారెడ్డిపల్లి రంగాపూర్ గ్రామంలో ప్రచార కార్యక్రమంలో భాగంగా నాగర్ కర్నూల్ డి సి సి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ముమ్మరంగా ప్రచారాన్ని నిర్వహించారు. వంగూరులో ఎర్రవోలు శ్రీను కొండారెడ్డిపల్లిలో టిఆర్ఎస్ నాయ కులు కాంగ్రెస్ లో చేరారు. రంగాపూర్ రంగాపూర్ తండాలో టిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ లో చేరారు.టీఆర్ఎస్ కార్యకర్తలు ఎమ్మెల్యే గువ్వల బాలరాజు వ్యవహార శైలి వైఖరి నచ్చకపోవడంతో బీఆరెస్ పార్టీకి రాజీనామా చేసి డీసీసీ అధ్యక్షులు అచ్చంపేట కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట నిలబెట్టుకుని కేసీఆర్ ప్రభుత్వం మనకు వద్దన్నారు.కాంగ్రెస్ గెలిస్తేనే పేదలకు మేలు జరుగుతుందని ఆయన తెలిపారు. గువ్వల బాలరాజు ఓడిపోతానని భయంతో డ్రామాలు ఆడుతున్నారు. ప్రజలు ఎవరు కూడా నమ్మవద్దని సూచించారు. 10 యేండ్ల పాలనలో కేజీ టు పీజీ దళిత బంధు బీసీ బందు రుణమాఫీ మూడు ఎకరాల భూమి డబల్ బెడ్ రూమ్ లు ఇంటికో ఉద్యోగం ఏమి కూడా రాలేదని ఆయన విమర్శించారు. ఇలాంటి ప్రభుత్వానికి చరమగీతం పాడే సమయం ఆసన్నమైందని గుర్తు చేశారు.ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పండిత్ రావు జడ్పిటిసి కెవియన్ అసెంబ్లీ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ క్యామ మల్లయ్య ఎంపీటీసీ రమేష్ గౌడ్ అల్వాల్ రెడ్డి రంగారావు నారాయణరెడ్డి వెంకటయ్య జంగయ్య షేర్ ఖాన్ గెల్వాల్ రావు యాదగిరిరావు ముత్యాల లక్ష్మారెడ్డి బొజ్జ కృష్ణారెడ్డి జయ ప్రసాద్ రావు శంకర్ యాదవ్ వేమారెడ్డి జనార్ధన్ రమేష్ శ్రీశైలం ఖయ్యూం శివశంకర్ మండల నాయకులు పాల్గొన్నారు

అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి : కలెక్టర్

నవ తెలంగాణ కందనూలు

నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ కు సంబంధించి పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ తెలిపారు. పోలింగ్ రోజు సన్నద్ధత, ఈవీఎం డిస్ట్రిబ్యూషన్, రిసీవింగ్ సెంటర్ల ఏర్పాటు పై సోమవారం ఉదయం రాష్ట్ర ప్రధాన ఎలక్టరోల్ అధికారి వికాస్ రాజ్ జిల్లా ఎన్నికల అధికారులు,రిటర్నింగ్అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. పోలింగ్ రోజున తీసుకోవాల్సిన చర్యల పై పలు సూచనలు చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా ఎన్నికల అధికారి పి. ఉదయ్ కుమార్ వివరిస్తూ పోలింగ్ రోజున ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సిక్టరియల్ అధికారులకు పూర్తి శిక్షణ ఇచ్చి అన్ని వసతులతో సిద్ధం చేయడం జరిగిందన్నారు. జిల్లా కేంద్రంలో ఒక కంట్రోల్ రూం ఏర్పాటు చేయడంతో పాటు రిటర్నింగ్ అధికారి ఆధ్వర్యంలో సైతం ఒక్కో కంట్రోల్ రూం ఏర్పాటు చేయటం



జరుగుతుందన్నారు. ఈవియం డిస్ట్రిబ్యూషన్ , రిసెప్షన్ సెంటర్ లో నిబంధనలకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నట్లు తెలియజేశారు.కొల్లాపూర్ రిటర్నింగ్ అధికారి కుమార్ దీపక్, అదనపు కలెక్టర్ కే. సీతారామ రావ్,నాగర్ కర్నూల్ రిటర్నింగ్ అధికారి వెంకటరామరెడ్డి, అచ్చంపేట రిటర్నింగ్ అధికారి గోపి రామ్, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రైతు బంధు అపిన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెబుదాం

కొల్లాపూర్ : కొల్లాపూర్ మండలం ఏల్లురు గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన బీరం హర్షవర్ధన్ రెడ్డి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రంగినేని అభిలాష్ రావు అభివృద్ధి చేసే బీరం హర్షవర్ధన్ రెడ్డి గారికే మా మద్దతు అంటూ కదం తొక్కిన ప్రజలు. కారు గుర్తుకు ఓటు



వేసి,వేయించి అభివృద్ధి,సంక్షేమాన్ని కొనసాగించాలని ఎన్నికల ప్రచారం చేశారు. ప్రజలను కోరిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డి మాజీ నాయకులు ,కొల్లాపూర్ నగర పంచాయతీలో ఎల్లూరు గ్రామాన్ని కలపాలని చూస్తే కోర్టును ఆశ్రయించి నగర పంచాయతీలో కలవకుండా చూసామన్నారు. గ్రామంలో 20 ఏళ్ల పాలించిన నాయకులు మీ ఊరి రోడ్డు పూర్తి చేయలేక పోయారన్నారు. నేను వచ్చాక మీ రోడ్డును పూర్తిచేసి సుందరంగా తీర్చిదిద్దానని అభివృద్ధి మీ ముందే కనిపిస్తుంది అభివృద్ధిని చూసి ఓటు వేయండి అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ ఎన్నికల ప్రచారంలో వారితో బిఆర్ఎస్ నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

టిఆర్ఎస్‌లోకి చేరిక

తాడూర్ :

అభి వృద్ధికి ఆకట్టి తులై బి ఆర్ఎస్ చేరిన తాడూర్ యారా ఆంజ నేయులు సురేష్ కుటుంబం సభ్యు



లు ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి నిర్వహిస్తున్న అభివృద్ధి చూసి ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీ లో చేరారు మాట్లాడుతూ గెలుపులో తమ వంతు భాగస్వాములు అవ్వాలనీ తన కుటుంబంతో పాటు తనకున్న సర్కిల్ లో పది కుటుంబాలను మర్రి జనార్దన్ రెడ్డి ఓటు చేయించి భారీ మెజారిటీతో గెలుపులో భాగస్వామ్యం అవ్వాలన్నారు. తాడూర్ మండల పార్టీ అధ్యక్షుడు రమేష్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొల్ల బాలకృష్ణ వారిని కోరారు. కార్యక్రమంలో చింత సత్తి మంచాల మల్లేష్, పరశురాములు, శరభయ్య మహేందర్ తదితరులు ఉన్నారు

కాంగ్రెస్ గెలుపు కోసం సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ప్రచారం..

వెల్దండ : కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి గెలుపు కోసం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి , జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉప అధ్యక్షులు సుంక్కి రెడ్డి వర ప్రసాద్ రెడ్డిలు సంయుక్తంగా వెల్దండ మండలంలోని ఉమ్మడి చౌదర్పల్లి



గ్రామపంచాయతీలో సోమవారం ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మొహతిలాల్ , నాయక్ కిసాన్ కిసాన్ సెల్ తాలూకా అధ్యక్షులు పర్వత రెడ్డి , మాజి సర్పంచ్ రామ చంద్రయ్య , కాంగ్రెస్ నాయకులు రమేష్ నాయక్,శంకర్ నాయక్, రమేష్ గౌడ్, కొండల్ యాదవ్ , రఘు నాయక్ , దెస్య నాయక్ , లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి రాచూర్ యువకుల చేరిక

వెల్దండ: మండల పరిధిలోని రాచూర్ గ్రామా నికి చెందిన యువకులు దాదాపు 20 మంది యువకులు సోమవారం గొలి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గోలి శ్రీనివాస్ రెడ్డి వారికి గులాబీ కండువాలు కప్పి బిఆర్ఎస్ పార్టీలో కి చేర్చు కున్నారు. కార్యక్రమంలో ఎంపిపి విజయ , వైస్ ఎంపిపి శాంతి, మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి సర్పంచ్ లు వెంకటేశ్వరరావు దార్ల కుమార్, శంకర్ నాయక్, ఉప సర్పంచ్ రమేష్ గౌడ్, నాయకులు భాస్కర్ రావ్, నాగులు నాయక్ , రాధ కిషన్ గౌడ్, గోకమల్ల రాజు, గండికోటరాజు, రమేష్ ముదిరాజ్ ,పర్వతాలు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

వనపర్తి

మంగళవారం | నవంబర్ 28, 2023 | www.navatelangana.com

ఇందిరమ్మ పాలన కావాలా..
దోపిడీ పాలన కావాలో ప్రజలే నిర్ణయించాలి



వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌక్ లో సోమవారం పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి రోడ్ షో నిర్వహించారు తిరుమల హిల్స్ నుంచి ర్యాలీగా కాంగ్రెస్ శ్రేణులతో బయలుదేరి రాజీవ్ చౌక్ వద్ద ఆయన ప్రసంగించారు. ఈ రాష్ట్రంలో ఇందిరమ్మ పాలన కావలెనా.. దోపిడీ పాలన కావాలెనా మీరే నిర్ణయించాలని అన్నారు. ఈ ఎన్నికలు ప్రజా రాజ్యానికి దొరల పాలనకు జరుగుతున్న యుద్ధమని, ఈ యుద్ధంలో ప్రజా పరిపాలన పక్షాన ఉంటారా దొరల పరిపాలన పక్షాన ఉంటారా అని ప్రజల ఉద్దేశించి అన్నారు. వనపర్తికి నిరంజన్ రెడ్డి చేసింది ఏమీ లేదని, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుడి మేగా రెడ్డికి ఓటు వేసి గెలిపించి అసెంబ్లీకి పంపించాలని కోరారు.

తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ రుణం తీర్చుకుందాం

- మాజీ ఎంపీ మంద జగన్నాథం



వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా కేంద్రంలోని శ్రీనివాస్ పూర్ దగ్గర గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం మాజీ ఎంపీ మంద జగన్నాథం వనపర్తికి వచ్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణను ఇచ్చింది సోనియాగాంధీ అని , తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీకి రుణం తీర్చుకుందామని వనపర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తుడి మెగారెడ్డిని మనం గెలిపించుకోవాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలోనే ప్రాజెక్టులు నిర్మించడం జరిగిందని, ఇప్పుడు నిర్మించినటువంటి ప్రాజెక్టుల పరిస్థితి ఏ విధంగా ఉందో మీ అందరికీ తెలుసని అన్నారు. రాబోయేది కాంగ్రెస్ పార్టీ అని, అధికారంలోకి వచ్చిన వెంటనే నియోజకవర్గం మన రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు పోతుందని అన్నారు . ఇతర పార్టీల వారు చెప్పే మాయమాటలకు మోసపోకుండానే స్వాతంత్రం కొరకు పోరాడిన పార్టీ కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ వైపే అన్ని వర్గాల వారు కాంగ్రెస్ వైపే చూస్తున్నారని, ఈ ఎన్నికలలో కాంగ్రెస్‌కు ఓటేసి ఇందిరమ్మ రాజ్యాన్ని మళ్లీ ఏర్పాటు చేయాలని అన్నారు.

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రచారం



ఆత్మకురు : అమరచింత మండల పరిధిలో వివిధ గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అభ్యర్థి చిట్టెం రామ్మోహన్ రెడ్డి సోమవారం ప్రచారం కొనసాగించారు. ఈ సంద ర్భంగా చింతరెడ్డి పల్లి, మిట్ట నంది మల్ల, క్రిష్టంపల్లి, మిట్ట నంది మల్ల, నందిమల్ల, మస్తిపురం, గ్రామా లలో ప్రచారం కొనసాగి ంచారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గడపగడపకు సంక్షేమ పథకాలు బీఆర్ఎస్ ప్రభుత్వం అందించిందని, పింఛన్ల పెంపు, కళ్యాణ లక్ష్మి ,రైతుబంధు, రైతు బీమా ,ఇలా అనేక సంక్షేమ పథకాలతో పాటు త్వరలో కేసీఆర్ భరోసా వంటి పథకాలు ప్రవేశపెడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రమేష్ ముది రాజ్, పట్టణ అధ్యక్షుడు నర్సింలు గౌడ్, జెడ్పిటిసి సరోజ వెంకటయ్య , ఎంపీపీ మాలతి,ఎంపిటిసి బాల్ రెడ్డి,మరియు టిఆర్ఎస్ నాయకులు చిన్న బాలరాజు, రాజేందర్ ,మరియు రాజేందర్ సింగ్ ,అమరచింత మునిసిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మరియు వివిధ గ్రామాల అధ్యక్షులు ,కార్యదర్శులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాద బీజేపీని ఓడించాలని సీపీఐ(ఎం) ప్రచారం



ఆత్మకూరు : అమరచింత మునిసిపాలిటీ పరిధిలోని 5. వ వార్డులో ప్రచారం నిర్వహిస్తూ సీపీఐ(ఎం) మండల నాయకులు అజయ్, బుచ్చన్న ,శ్యాంసుందర్ అనంతమ్మలు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను. తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం సిలిండర్ రూ.1000కి ఇస్తున్న కేంద్ర ప్రభుత్వం తెలంగాణలో అధికారం లోకి వస్తే నాలుగు సిలిండర్ లు ఉచితంగా ఇస్తామని చెప్పడం సిగ్గు చేటని విమర్శించారు. ఈ కార్యక్రమం లో భక్తరాజు, సుజ్ఞానం, విజయ్, షేక్ పాషా రవిప్రకాష్, వసంత, మాణిక్యమ్మ , మార్తమ్మ సలోమి, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

మరోసారి ఆశీర్వదించండి..

- కొల్లాపూం ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి బీరం విజయమ్మ



వీపనగండ్ల : గ్రామాల అభివృద్ధి చేశారు మళ్లీ మరొసారీ ఆశీర్వదించండి అని కొల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డి సతీమణి విజయమ్మ అన్నారు. సోమవారం మండలంలోని గోవర్ధనగిరిలో ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని మహిళలు, కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో రైతులకు ఇబ్బందులు కలవకుండా పొలాలకు వెళ్లడానికి రోడ్డు నిర్మాణం చేయడం జరిగిందని, అదేవిధంగా తూముకుంట నుండి, గోవర్ధనగిరి వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందన్నారు గ్రామంలో సిసి రోడ్లు మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు మరింత అభివృద్ధి జరగాలంటే మరొకసారి అవకాశం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు 30 తారీఖున నిర్వహించే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి మరొకసారి అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ గ్రామ అధ్యక్షులు క్యాతం, శేఖర్, నాయకులు సురేష్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, బుచ్చన్న ,లక్ష్మయ్య, కోటి, రాముడు, గంగాధర్, రజిని బాబు ,బక్కన్న ,నాగన్న, శివ, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలను పారదర్శకంగా నిర్వహిద్దాం

• ఎస్పీ యోగేష్ గౌతం



నారాయణపేటటౌన్ : ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం నారాయణపేట జిల్లాలో ఎన్నికలు ఫ్రీ అండ్ ఫెయిర్, పారదర్శకంగా నిర్వహిద్దామని, ప్రజలంతా స్వేచ్ఛగా, ధైర్యంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్పీ యోగేష్ గౌతం అన్నారు. నవంబర్ 30వ తేదీన తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల సందర్భంగా సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ జిల్లాలో నారాయణపేట, మక్తల్,కొడంగల్ నియోజకవర్గాలలో కేంద్ర సంఘం నిబంధనల మేరకు.. ఎన్నికలు నిష్పక్షపాతంగా నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు ధైర్యంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఎవరికైనా ఎలాంటి సమాచారం తెలిసిన వెంటనే సంబంధిత పోలీసులకు సమా చారం ఇవ్వాలని, వారిపై తగిన చర్యలు తీసుకోవడం జరుగు తుందని అన్నారు.ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని, జిల్లాకు 6 కేంద్ర సాయుధ బలగాల కంపెనీలు, ఇతర రాష్ట్రాల నుంచి 675 ఫోర్స్, జిల్లా పోలీసులు540,02 టీఎస్ఎస్పీ ప్లటున్స్ మొత్తం 1950 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 553 పోలింగ్ బూత్‌లు ఉన్నాయని,90 సమస్యాత్మక గ్రామాలను గుర్తించామని, పోలింగ్ బూత్ లను 61 రూట్లుగా విభజించి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆయా రూట్లలో పకడ్బందీగా పోలీస్ బందోబస్తుతో పాటు పోలీసు అధికారులతో రూట్ మొబైల్స్ పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందని, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ అమలు నుంచి ఇప్పటివరకు రూ.2.98 కోట్ల రూపాయలను పట్టుకుని గ్రివియస్ కమిటీకి అప్పగించడం జరిగిందని ,2900 లీటర్ల లిక్కర్ ను సీజ్ చేసినట్లు వివరించారు. నేటి సాయంత్రం 5 గంటలలోపు అన్ని రాజకీయ పార్టీలు తమ ప్రచారాన్ని ముగించాలని , 5 గంటల తర్వాత ఎవరైనా ప్రచారం చేస్తే వారిపై ఎన్నికల నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. నేటి సాయంత్రం 5 గంటల నుండి ఎలక్షన్ వరకు 72 గంటలు డ్రైడేగా కలెక్టర్ ప్రకటించడం జరిగిందని, జిల్లా పరిధిలో విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఓటర్లను ప్రలోభలకు గురిచేయడానికి ఎవరైనా మద్యం, నగదు, తదితర వస్తువులు సరఫరా చేస్తే వారిపై చట్ట ప్రకారంచర్యలు తప్పవనిహెచ్చరించారు. ఎన్నికలు పారద ర్శకంగా నిర్వహించేందుకు జిల్లాప్రజలు సహకరించాలని కోరారు.

ప్రజాస్వామ్య హక్కులను ..
కాలరాస్తున్న ప్రభుత్వాన్ని ఎండగడుదాం

• రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీ. గోపాల్



మల్దకల్ : మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో 2023 నవంబర్ 30న జరగనున్న తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ప్రజలకు తెలంగాణ పీపుల్స్ జయంతి యాక్షన్ కమిటీ టీపీజేఏసీ పిలుపునివ్వడం జరిగింది. మంగళవారం మల్దకల్ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీ గోపాల్ మాట్లాడుతూ ఇన్ని రోజులు కేసీఆర్ ప్రభుత్వాన్ని ఎండగట్టేంతవరకు విడిచి పెట్టమని అన్నారు. 2014లో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నాం. ఉద్యమ పార్టీగా ఆవిర్భ వించిన తెలంగాణ రైతాంగ సమితి బీఆర్ఎస్ పార్టీని 2014 ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించి అధికారం కట్టబెట్టా మన్నారు. రెండోదప 2018లో రెండోసారి కూడా అధికారం అప్పగించాము కానీ భారతీయ జనతా పార్టీ ఉద్యమ పార్టీగా చెప్పుకొని రాజకీయ పార్టీగా మారిందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా తుంగలో తొక్కి ప్రజలపై నిర్బంధాన్ని ప్రయోగించిందని ఈ ప్రభుత్వానికి బహుదూరం, దళిత ముఖ్యమంత్రి , దళితులకు మూడు ఎకరాల భూమి , బీసీ సబ్ ప్లాన్, ముస్లిం డిక్లరేషన్ అమలు కాకపోవడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో రామాంజనేయులు , ప్రభుదాస్ ,ఏ ఫోన్ దేవరాజు, రాఘవేంద్ర నాగర్ ముకుడయ్య రంగన్న తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు నిర్వహణకు అన్నీ ఏర్పాట్లు చేపట్టాలి

• కలెక్టర్ వల్లూరు క్రాంతి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అదికారి, కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, తదితర ముఖ్య ఎన్నికల అధికారులు రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో కలెక్టర్ , అదనపు కలెక్టర్‌లు అపుర్వ్ చౌహాన్, చీర్ల శ్రీనివాష్ లతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల ఏర్పాటు, ఈవీఎం యంత్రాల తరలింపు, కౌంటింగ్ ఏర్పాట్లు తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ కలెక్టర్ లకు పలు సూచనలు చేశారు. వీడియో సమావేశం అనంతరం కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం పోలింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రతి అసెంబ్లీ నియోజక వర్గంలో మహిళలు, యువత, దివ్యాంగులను పోలింగ్ లో భాగస్వామ్యం చేసేలా, ఆ సందేశం స్పష్టంగా తెలిసేలా మోడల్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని తెలి పారు. ఎన్నికల ప్రచార సమయం గద్వాల్,ఆలంపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో నవంబర్ 28 సాయంత్రం 5 గంటలకు, ముగుస్తుందని, అనంతరం 48 గంటల పాటు సైలెన్స్ పీరియడ్ పాటించాల్సి ఉంటుందని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రిటర్నింగ్ అధికారులు సైలెన్స్ పీరియడ్ లో పాటించాల్సిన నిబంధనలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు, అభ్యర్థులకు సమాచారం అందించాలని అన్నారు. పోలింగ్ నిర్వహణకు డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను కట్టుదిట్టంగా ఏర్పాటు చేయాలని, విధులు నిర్వహించే పోలింగ్ సిబ్బందికి అవసరమైన ఏర్పాట్లు కల్పించాలని అన్నారు. పోలింగ్ అనంతరం పోలింగ్ కేంద్రాల నుంచి కౌంటింగ్ కేంద్రం స్ట్రాంగ్ రూమ్ కు ఈ.వి.ఎం. యంత్రాల తరలింపు కోసం అవసరమైన వాహనాలను సిద్ధం చేయాలని అన్నారు. పోలింగ్ రోజు పోలింగ్ సిబ్బంది సకాలంలో పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని, మాక్ పోల్ నిర్వహించాలని, పోలింగ్ సజావుగా జరిగే విధంగా విధులు నిర్వహించాలని, వల్నరబుల్ పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ నిర్వహించాలని, జిల్లాలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పోలింగ్ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు.ఈ సమావేశంలో గద్వాల్, ఆలంపూర్ రిటర్నింగ్ అధికారులు సి అపుర్వే చౌహాన్, ఆర్ డీ ఓ చంద్ర కళ , ఎన్నికల సూపరిం టెం డెంట్ నరేష్, అధికారులు పాల్గొన్నారు.

ఓటుహక్కు వినియోగించుకున్న పోలింగ్ సిబ్బంది

ఎన్నికల్లో విధులు నిర్వహించే ఉద్యోగ, పోలీస్ సిబ్బంది కి పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. సోమవారం ఐ.డీ.ఓ.సీ సమావేశం హాల్‌లో పోలీస్ సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓట్లు వేయడాన్ని రిటర్నింగ్ అధికారి అపుర్వ్ చౌహాన్‌తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాస్ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగిం చుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గద్వాల నియోజకవర్గానికి సంబంధించి మొత్తం 184 ఉద్యోగ, పోలీస్ సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వినుయోగిం చుకున్నారని, ఆలంపూర్ నియోజక వర్గానికి మొత్తం 122 మంది ఉద్యోగ, పోలీస్ సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వినుయోగించుకున్నారన్నారు. ఇతర నియోజకవర్గాలకు సంబంధించి ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు. ఎన్నికల సిబ్బంది పోస్టల్ బ్యాలట్ ఓటింగ్ ప్రక్రియలో ఓటర్ లిస్టులో పేర్లు చెక్ చేయడం, రిజిస్టర్‌లో పేరు నమోదు చేయడం, ఇంకు వేయడం, బ్యాలెట్ బాక్స్ నందు బ్యాలట్ పేపర్ వేయడం కలెక్టర్ దగ్గర ఉండి పరిశీలించారు. పోలింగ్ రోజు ఎన్నికల నియమావళి ప్రకారం పోలీస్ సిబ్బంది, ఉద్యోగులు తమ విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అపుర్వ్ చౌహాన్ , చెర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమాన్ని కొనసాగించాలి

• ఎన్నికల ప్రచారంలో బీరం హర్షవర్ధన్ రెడ్డి



కొల్లాపూర్ : కారు గుర్తుకు ఓటేసి, వేయించి అభివృద్ధి, సంక్షేమాన్ని కొనసాగించాలని బీఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డి కోరారు. గత ఎన్నికల సమయంలో తాళ్ల నరసింహపురంను కొల్లాపూర్ మున్సిపాలిటీ నుంచి వేరు చేసి గ్రామపంచాయతీగా చేస్తానని హామీ ఇచ్చానని, ప్రజలకు ఇచ్చిన హామీని నేరవేర్చానని పేర్కొన్నారు. గత ఎన్నికలలో భారీ మెజార్టీ ఇచ్చారని, ఈ సారి కూడా అండగా ఉండాలని కోరారు. విద్యుత్ సమస్య తీర్చానని, సీసీరోడ్లు నిర్మించామన్నారు. అప్పుడు ఎట్లుండే తాళ్ల నరసింహాపూర్ ఇప్పుడు ఎట్లుందని, అభివృద్ధి చేసిన తనకు మీ ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి కోసం రూ.40 లక్షలు మంజూరు చేశామని, ఎన్నికల తర్వాత పనులు చేసుకోవచ్చని తెలిపారు. కొందరు నాయకులు ఉద్యోగులను, వ్యాపారులను, కాంట్రాక్టర్లను మీ అంతు చూస్తా అంటూ బెధిరింపులకు గురిచేస్తున్నారని, అలాంటి వారికి మీ ఓటుతో గట్టిగా బుద్ధి చెప్పాలన్నారు. రైతుల మేలు కోరే బీఆర్ఎస్ ప్రభుత్వం కావాలా లేక రైతులను గోస పెట్టే కాంగ్రెస్ ప్రభుత్వం కావాలా తేల్చుకోవాలని అన్నారు. ఈ ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్



నారాయణపేట టౌన్ : సాధారణ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. సోమవారం నారాయణపేట లోని దత్త బృందావన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టీచర్స్ ఎడ్యుకేషన్ సింగారం దగ్గర రిసెప్షన్ కేంద్రాన్ని తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అవసరమైన టేబుల్స్, చైర్స్, టెంట్స్, బారికాడ్స్ తదితర ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. కలెక్టర్‌తో పాటు ఏవో నర్సింగరావులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో 4386 మంది
పోస్టల్ బ్యాలెట్ వినియోగం : కలెక్టర్

కందనూలు : 80 సంవత్సరాలు పైబడిన వృద్ధులు, వికలాంగులు ఆయా నియోజకవర్గాల్లో పోస్టల్ బ్యాలెట్ వినియోగంలో భాగంగా సోమవారం వరకు నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో 14 మంది వృద్ధులు,19 మంది వికలాంగులు, అత్యవసర సేవల కు చెందిన 25 మంది,అచ్చంపేట లో 71 మంది వృద్ధులు, 51 మంది వికలాంగులు, అత్యవసర సేవలకు చెందిన 18 కొల్లాపూర్ లో 26 మంది వృద్ధులు,36 మంది వికలాంగులు అత్యవసర సేవలకు చెందిన 62 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నారని కలెక్టర్ ఉదయ్ కుమార్ సోమవారం ఒక ప్రకటన తెలిపారు. జిల్లాలో మొత్తం 300 మంది హోమ్ ఓటింగ్ కు దరఖాస్తు చేసుకోగా ఆదివారం వరకు మొత్తం 260 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల విధుల్లో భాగంగా ఎన్నికల సిబ్బంది తమ ఓటు హక్కును వినియోగంలో భాగంగా సోమవారం సాయంత్రం వరకు నాగర్ కర్నూల్ నియోజకవర్గం పరిధిలో 965 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నారు, అచ్చంపేట నియోజకవర్గ పరిధిలో 1361 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నారు. కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో 652 మంది ఎన్నికల సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోగా జిల్లాలోని ఎన్నికల సిబ్బంది రాష్ట్రంలోని ఇతర జిల్లా నియోజకవర్గాల్లో ఓటు హక్కు కలిగి ఉన్న ఎన్నికల సిబ్బంది 1148 మంది ఉద్యోగస్తులు తమ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఇంకా వినియోగించుకోవాల్సిన 2500 మంది ఎన్నికల విధుల్లో పాల్గొని సిబ్బంది ఈనెల 28వ తేదీ వరకు వినియోగించుకునే అవకాశం ఉందని, కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి ఉదయ్ కుమార్ తెలిపారు. జిల్లాలో ఉన్న 7 లక్షల 90 వేల 76 మంది ఓటర్లు ఉం డగా 6 లక్షల 94 వేల 901 మందికి ఓటర్ స్లిప్పులు అందించగా, 98 శాతం ఓటర్ స్లిప్పులను పంపిణీ చేయడం జరిగింది అన్నారు. 14175 మందిలో ఆబ్సెంట్, షిఫ్టెడ్ మరణించిన ఓటర్లుగా ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. జిల్లావ్యాప్తంగా ఇప్పటివరకు 1 లక్ష 13 వేల 689 ఓటర్ ఎపిక్ కార్డులను అందజేయడం జరిగిందని, జిల్లాలోని మూడు నియోజకవర్గాల పరిధిలో 802 పోలింగ్ కేంద్రాలలో అన్ని వస్తువులు కల్పించడం జరిగిందని ఈనెల 30వ తేదీన నిర్వహించే పోలింగ్ ప్రక్రియకు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఈనెల 28వ తేదీ మంగళవారం సాయంత్రం ఐదు గంటల వరకు ప్రచార గడువు ముగుస్తుందని, జిల్లాలో రాజకీయ పార్టీల ప్రతినిధులు గుర్తించి, ఎన్నికల నిబంధనలను అతిక్రమించకుండా సహకరించాలని కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
9
వనపర్తి
మంగళవారం | నవంబర్ 28, 2023 | www.navatelangana.com

48 కాటన్ల మద్యం సీజ్

నవతెలంగాణ వనపర్తి

ఎన్నికల తనిఖీల్లో భాగంగా మద్యనిషేధ, ఆబ్కారీ వనపర్తి జిల్లా టాస్కోర్స్ ఇన్స్పెక్టర్, సిబ్బంది కచ్చితమైన సమాచారం మేరకు సోమవారం మధ్యాహ్నం చిన్నంబావి మండలం దగడపల్లి గ్రామంలో దాడులు నిర్వహించి 48 కాటన్ల మద్యం సీజ్ చేసినట్లు అబ్కారి టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ జి కళ్యాణ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామానికి చెందిన సిరసనగండ్ల వెంకట్రావు తండ్రి చిన్న బాలయ్య, సురగౌని శంకరయ్య తండ్రి చిన్న సాయన్న మరియు దేవమ్మ భర్త రాములు అనె ముగ్గురి వ్యక్తుల వద్ద 48 కాటన్ల మద్యం పట్టుకున్నట్లు తెలిపారు. ఈ ముగ్గురి పైన కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. మొత్తం 48 కాటన్ల మద్యం సీజ్ చేసి 3 కేసులు నమోదోచేయడం జరిగిందని తెలిపారు. వనపర్తి జిల్లాలో అక్రమంగా మద్యం అమ్మినట్లైతే చట్టరీత్య కఠినచర్యలు తప్పవని ఇన్స్పెక్టర్ జి కళ్యాణ్ ఎచ్చరించడం జరిగింది. అసెంబ్లీ ఎలక్షన్ల సందర్భంగా ఎన్నికల నిబంధనలకు విరుద్దంగా ఎవరైన అక్రమంగా మద్యం అమ్మిన ఓటర్లని ప్రలోభపెట్టేందుకు మద్యం సీసాలను పంచిన వారిపైన కేసులు నమోదు చేసి చట్టరీత్య కఠినచర్యలు తీసుకుంటామని మద్యనిషేధ మరియు ఆబ్కారీ వనపర్తి జిల్లా టాస్కోర్స్ ఇన్స్పెక్టర్ జి కళ్యాణ్ హెచ్చరించారు. ఈ దాడిలో జిల్లా మద్యనిషేధ ఆబ్కారీ టాస్కోర్స్ ఇన్స్పెక్టర్ జి కళ్యాణ్ మరియు కానిస్టేబుళ్ల సత్యనారాయణ గౌడ్ , వి లక్ష్మి, టి .జనార్దన్ రెడ్డి మరియు సి.యాదయ్య యాదవ్ పాల్గొన్నారు.

అసెంబ్లీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

-జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్

నవతెలంగాణ వనపర్తి

నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ కు సంబంధించి పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. పోలింగ్ రోజు సన్నద్ధత, ఈవియం డిస్ట్రిబ్యూషన్, రిసీవింగ్ సెంటర్ల ఏర్పాటు పై సోమవారం ఉదయం రాష్ట్ర ప్రధాన ఎలక్టరోల్ అధికారి వికాస్ రాజ్ జిల్లా ఎన్నికల అధికారులు, రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. పోలింగ్ రోజున తీసుకోవాల్సిన చర్యల పై పలు సూచనలు చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్ వివరిస్తూ



పోలింగ్ రోజున ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సెక్టోరియల్ అధికారులకు పూర్తి శిక్షణ ఇచ్చి అన్ని వసతులతో సిద్ధం చేయడం జరిగిందన్నారు. జిల్లా కేంద్రంలో ఒక కంట్రోల్ రూం ఏర్పాటు చేయడంతో పాటు రిటర్నింగ్ అధికారి ఆధ్వర్యంలో సైతం కంట్రోల్ రూం ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. ఈవియం డిస్ట్రిబ్యూషన్ , రిసెప్షన్ సెంటర్ లో నిబంధనలకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నట్లు తెలియజేశారు. వనపర్తి రిటర్నింగ్ అధికారి ఎస్. తిరుపతిరావు నోడల్ అధికారులు తదితరులు వి.సి.లో పాల్గొన్నారు.

వికలాంగులందరూ ఓటు వేయండి

నవ తెలంగాణ కందనూలు

నాగర్ కర్నూలు జిల్లాలో ఉన్న వికలాంగులందరూ ఈనెల 30న జరిగే పోలింగ్ లో పాల్గొని తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎన్.పిఆర్.డి. వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కోట్ల గౌతమ్ వికలాంగులకు సోమవారం మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. జిల్లాలో కొందరు వికలాంగులు ఇప్పటికే ఇంటి వద్ద ఓటు వేశారని, ఆ సౌకర్యం లభించని వికలాంగులు పోలింగ్ కేంద్రాల వద్ద ఓటు వేయాలని కోరారు. వికలాంగులందరూ ఓట్లు వేస్తే ఆ ప్రభావం రాజకీయ పార్టీలపై ఉంటుందని అప్పుడు రాజకీయ పార్టీలు వికలాంగుల గురించి ఆలోచించడం మొదలు పెడతాయని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్దకు వెళ్లలేని వికలాంగులకు ఎన్నికల సంఘం రవాణా సౌకర్యం కల్పించిందని అసౌకర్యాన్ని వినియోగించుకోవాలని వికలాంగులకు సూచించారు. వికలాంగులు వారి గ్రామాలు, పట్టణాల్లోని బిఎల్ఓ లను సంప్రదించాలని కోరారు. ర్యాంపులు, వీల్ చైర్లు కూడా ఏర్పాటు చేసినట్లు ఎన్నికల సంఘం అధికారులు తమకు సమాచారం అందించారని, ఎక్కడైనా ఈ సౌకర్యాలు లేకపోతే వెంటనే అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని, స్పందన రాకుంటే తమకు తెలియజేయాలని కోరారు. పోల్ చిట్టీలు అందనివారు వెంటనే బిఎల్ఓ లను సంప్రదించాలన్నారు. ఎన్నికల సంఘం వెబ్సైట్ నుంచి కూడా డౌన్ లోడ్ చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. ఓటర్ లిస్టులో పేరు ఉందో లేదో ఒకసారి చెక్ చేసుకోవాలని అన్నారు. ఓటు వేసేటప్పుడు భారత ప్రభుత్వం గుర్తించిన 18 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదో ఒక దానిని తీసుకువెళ్లాలని కోరారు. తప్పనిసరిగా 100 శాతం వికలాంగులు ఓటు వేయాలని కోరుతున్నామన్నారు. వికలాంగులు వారి కుటుంబ సభ్యులతో కూడా ఓటు వేయించాలని కోరారు. గడచిన పది సంవత్సరాల్లో ఎవరు ఏం చేశారో బాగా ఆలోచించి ఒత్తిడికి, ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. వికలాంగులకు ఏ పార్టీ ఏం చేస్తానంటుందో నిశితంగా పరిశీలించాలని, అధికారంలోకి వస్తే వారు ఆ హామీలు నెరవేరుస్తారో లేదో ఆలోచించాలని కోరారు. ఇంతకుముందు అధికారంలో ఉన్నప్పుడు వికలాంగులకు ఆ పార్టీలు ఏం చేశాయో పరిశీలించాలని కోరారు. ఓటుహక్కు శక్తివంతమైందని దానిని దుర్వినియోగం చేస్తే ఇబ్బం దులు తప్పవని హెచ్చరించారు. పూర్తిస్థాయిలో ఆలో చించి నిజాయితీతో ఓటు వేయాలని వికలాంగులందర్నీ కోరుతున్నామని గౌతమ్ తెలిపారు.

మతోన్మాద శక్తులను తిరస్కరించండి : సీపీఐ(ఎం)



నవతెలంగాణ- కొల్లాపూర్ రూరల్

మతోన్మాద శక్తులను తిరస్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పర్వతాలు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాసులు అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం కేంద్రంలో నియోజకవర్గ కార్యకర్తల సమావేశం కొల్లాపూర్ లో పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మతం పేరుతో రాజకీయాలు చేస్తున్న బిజెపి, బిజెపితో అంట కాగుతున దాని మిత్రపక్షాలు ను ఓడించాలన్నారు.మతోన్మాదంతో ప్రజల పట్ల విషం చిమ్ముతూ ప్రజా సమస్యలను పక్కదోవ పట్టిస్తూ మతోన్మాద రాజకీయాలను బిజెపి చేస్తున్నదని అన్నారు. కేంద్రంలో అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్న నరేంద్ర మోడీ ఉన్న ఉద్యోగాలను తొలగిస్తున్నాడని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు శక్తులకు అప్పగించారన్నారు. దేశాన్ని సర్వనాశనం చేస్తున్నాడని అటువంటి బిజెపి తెలంగాణలో ఒక్క సీటు కూడా గెలిపించకుండా ప్రజలు విజ్ఞతతో ఓటు వేయాలని పిలుపునిచ్చారు. మతం, కులం పేరుతో రాజకీయాలు చేసే పార్టీలకు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి బి శివవర్మ,సీపీఐ(ఎం) జిల్లా నాయకులు డి ఈశ్వర్ ఎం శ్రీనివాసులు పెద్దకొత్తపల్లి మండల కార్యదర్శి ఎం దశరథం, పెంట్లవెల్లి మండల కార్యదర్శి కురుమయ్య , నాయకులు సలీం ముంతాజలి బాల పేరు, అశోక్ ,రవి, బుచ్చన్న ,భగవంతు, ఆంజనేయులు, కిరణ్ కుమార్ ,రాజు రామకృష్ణ పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డి ని కలిసిన బచ్చు రామకృష్ణ..

నవతెలంగాణ- వెల్దండ

తెలంగాణ పీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి సోమవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని ఆయన నివాసంలో నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ , వంగూరు మండల మహాసభ అధ్యక్షులు మేడిశెట్టి సురేష్, వెల్దండ మండల మహాసభ అధ్యక్షులు ఉప్పు ఆంజనేయులు, జిల్లా పిఆర్ఓ మిరియాల రాజయ్య లు మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ పీసీ సీ అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్యక్రమంలో పాల్గొన్నారు.

హర్షవర్ధన్ రెడ్డినీ గెలిపించాలి

కోడేరు : మండల పరిధిలోనీ ఠాకూర్ తండా, మూల మడత తండాల్లో సోమవారం సుమారు 200 మంది బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దూ రెడ్డి రఘువర్ధన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ద్వారానే కొల్లాపూర్ అభివృద్ధి జరిగిందని అన్నారు. ప్రతి ఒక్కరూ కారు గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కిషన్ నాయక్, విండో డైరెక్టర్ జగన్ మోహన్ రెడ్డి, మండల అధ్యక్షుడు సూర్య రాజశేఖర్ గౌడ్ తదితరులున్నారు.

కాంగ్రెస్ పార్టీ ముమ్మర ప్రచారం

కోడేరు: మండల కేంద్రంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ముమ్మరంగా ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపీపీ కొత్త రామ్మోహన్రావు, డాక్టర్ పగిడాల శ్రీనివాసులు పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ద్వారానే అభివృద్ధి సాధ్యమైందని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అధికారంలోకి వస్తే అవినీతి అక్రమాలను అడ్రస్ లేకుండా చేస్తా..

నవతెలంగాణ - ఊరుకొండ

బడుగు బలహీన వర్గాల ప్రజలకు కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీ మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అని.. ప్రజా సంక్షేమం కోసం ఎల్లవేళలా కృషి చేయడానికి వచ్చిన తనకు ఒక్క అవకాశం ఇస్తే.. అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని.. అధికారంలోకి వచ్చిన వెంటనే గత ప్రభుత్వం చేసిన అవినీతి అక్రమాలను అంతం చేస్తానని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. ఊరుకొండ మండల కేంద్రంతోపాటు ఊరుకొండ పేట, నర్సంపల్లి, తదితర గ్రామాల్లో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు వెంకటయ్య గౌడ్ అధ్యక్షతన చేపట్టిన కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జనంపల్లి అనిరుద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ ప్రచారానికి వెళ్లిన జనంపల్లి అనిరుద్ రెడ్డికి ఆయా గ్రామాల ప్రజలు బోనాలు, బతుకమ్మలు, నృత్యాలు చేస్తూ ఘనంగా స్వాగతం పలికి పూలమాలలు, శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా జనంపల్లి అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ.. గత పది సంవత్సరాలుగా ధరణి పేరుతో భూకబ్జాలు, అవినీతి అక్రమాలు, కాంగ్రెస్ పేదలకు ఇచ్చిన అసైన్డ్ భూములు, దేవాలయ భూములు, కబ్జా చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఓటు వేస్తే ఇకముందు కూడా ప్రజల భూములు ఇండ్లు స్థలాలు దౌర్జన్యంగా లాక్కుంటారని అన్నారు. దేవాలయంలో హుండీ ఆదాయం సైతం కొల్లగొడుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఓటు వేస్తే రాబోయే రోజుల్లో దౌర్జన్యాలు దోపిడీలు రౌడీయిజం పెట్రేగుతుందని గుర్తు చేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు వెంకటయ్య గౌడ్, తిరుపతి రెడ్డి, దెయ్యాల యాదయ్య, జంగయ్య, రమేష్ నాయక్, అయ్యుబ్ పాషా,



వీరస్వామి, శ్యాంసుందర్ రెడ్డి, తలసాని అనిల్ రెడ్డి, సత్యం రెడ్డి, శ్రీధర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, గోపి నాయక్, సమ్మి, దుబ్బ మల్లేష్, ఆలకుంట వెంకటేష్, విజయుడు, రవి, మనోహర్ రెడ్డి, బంగారయ్య, పాతర్ల తిరుపతయ్య, శివలీల రాజు, జగదీష్, గని, రఫిక్, ఆరిఫ్, భాస్కర్, కాంగ్రెస్ సీనియర్ పాల్గొన్నారు.

జూనియర్స్ ఖో ఖో బాలబాలికల ఎంపికలు

నవతెలంగాణ- కందనూలు



నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని గీతాంజలి క్రీడా మైదానం ప్రాంగణంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఖోఖో అసోసియేషన్ అనుబంధంతో నాగర్ కర్నూల్ జిల్లా కోకో అసోసియేషన్ ఆధ్వర్యంలో జూనియర్స్ ఖో ఖో బాలబాలికల ఎంపికలు జరిగాయి ఈ ఎంపికలకు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా నుండి దాదాపుగా 212 మంది క్రీడాకారులు హాజరయ్యారు బాలికల జట్టుకు 15 మంది బాలుర జట్టుకు 15 మంది ఎంపికయ్యారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర కోకో అసోసియేషన్ కోశాధికారి విలియమ్స్ , నాగర్ కర్నూల్ జిల్లా ఖో ఖో అసోసియేషన్ ఇన్చార్జి నిరంజన్ యాదవ్, ఎస్ పి సి కోఆర్డినేటర్ ప్రసాద్ గౌడ్ మాజీ ఎస్ జి ఎఫ్ కార్యదర్శి వెంకటయ్య హాజరయ్యారు కార్యక్రమంలో , సత్యనారాయణ షంషేర్ ఆలీ పిడి వెంకటేష్ నాగర్ కర్నూల్ జిల్లా షఉటింగ్ బాల్ ప్రధాన కార్యదర్శి పూర్ణచంద్ తగ్గ ఆఫర్ ప్రధాన కార్యదర్శి ప్రకాష్. కృష్ణ యాదయ్య రవి భాస్కర్ పాల్గొన్నారు.

'జూపల్లి మంత్రిగా ఉండి పరిశ్రమలు ఎందుకు తేలేకపోయారు'

నవతెలంగాణ-కొల్లాపూర్

జూపల్లి కృష్ణారావు పరిశ్రమల మంత్రిగా ఉన్నప్పుడు ఎందుకు పరిశ్రమలు తీసుకురాలేక పోయారని మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అభిలాషరావు అన్నారు. సోమ వారం విలేకరుల సమావేశంలో మాట్లా డారు ఈ సందర్భంగా వారు మాటా ్లడుతూ 19న సంవత్సరాల కాలంలో అధికారంలో ఉండి పరిశ్రమల శాఖ మంత్రిగా ఉంటూ అధి కారం అనుభవించిన నీవు కొల్లాపూర్ అభివృద్ధి కొరకు పరిశ్రమలు ఎందుకు తేలేదని కనీస కొల్లాపూర్ ప్రాంత యువత ఉపాధి కోసం ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు వెయ్యి దాకా కల్పించవచ్చని అలా ఎందుకు చేయలేదని వారన్నారు తెలంగాణ ముసుకులో తెలంగాణ ఉద్యమంలో పని చశామని కాంగ్రెస్ విమర్శలు గుప్పించి నేడు ఓట్ల కోసం ప్రజ లను మభ్యపెట్టి మాయమాటలు చెప్పి ఓట్లు దండు కోవాలని విశ్వ ప్రయత్నాలు చేస్తున్నా రన్నారు. బీఆర్ ఎస్ కాంగ్రెస్ వాళ్లని ఎక్కడ ఇబ్బందులు పెట్టలేదని ప్రజా పరిపాలన ప్రజా స్వామ్యాన్ని గౌరవిస్తూ వస్తున్నామన్నారు.ఈ సమావేశంలో సర్పంచులు టిఆర్ఎస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు